

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | సోమవారం 06 నవంబర్ 2023 | www.navatelangana.com



సీపీఐ(ఎం) తొలి జాబితా విడుదల

- మూడు స్థానాలలో పేర్లు ఖరారు చేసిన రాష్ట్ర కమిటీ
- రెండో జాబితాలో మిగిలిన స్థానాల ఖరారు
- 8న నామినేషన్ వేయనున్న జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకుగాను పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆదివారం ప్రకటించింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్రవ్యాప్తంగా 14 స్థానాలు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. అందులో ఉమ్మడినల్లగొండ జిల్లా నుండి మూడు స్థానాలలో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసి ప్రకటించారు.మరికొన్ని స్థానాలు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న సీపీఐ(ఎం) రెండో జాబితాలో ఆ స్థానాలలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించనున్నారు.ఇప్పటివరకు కాంగ్రెస్‌తో పొత్తులపై చర్చించిన సీపీఐ(ఎం) పొత్తులు కొలిక్కి రాకపోవడంతో ఒంటరిగానే పోటీ చేసేందుకు సిద్ధమైంది.కాంగ్రెస్ ఇస్తామన్న రెండు స్థానాలపై స్పష్టత ఇవ్వడంలో కాలయాపన చేస్తుండడతో ఒంటరిగా పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించి అభ్యర్థులను ప్రకటించింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తున్న సీపీఐ(ఎం) ఎన్నికల్లో గెలిపించి చట్టసభలకు పంపించాలని ఆ పార్టీ అభ్యర్థులు విస్తృత ప్రచారం చేయనున్నారు. ఆయా నియోజకవర్గాలలో సోమవారం నుంచి ప్రచారం ప్రారంభించేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు.

ఉమ్మడి జిల్లాలో మూడు స్థానాలలో పేర్లు ఖరారు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తొలి జాబితాలో మూడు స్థానాలలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.మిర్యాలగూడ నుంచి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నకిరేకల్ నుంచి బొజ్జ చినవెంకులు, భువనగిరి నుంచి కొండమడుగు నర్సింహ పేర్లను ఖరారు చేశారు.నల్లగొండ, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోనూ పార్టీ పోటీ చేసేందుకు సిద్ధమైంది.ఈ స్థానంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను రెండో జాబితాలో ఒకట్రెండు రోజుల్లో ప్రకటించనున్నట్లు సమాచారం.

8న జూలకంటి నామినేషన్

ఈనెల 8న మిర్యాలగూడ నుంచి పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు.నామినేషన్ వేస్తున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు పదివేల మంది జన సమీకరణతో పెద్దఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేయనున్నట్టు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.దీనికోసం ఇప్పటికే నియోజవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా నకిరేకల్, భువనగిరి అభ్యర్థులు 8 లేదా 9వ తేదీలలో నామినేషన్ వేయనున్నట్టు తెలుస్తుంది.



సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా.. కొండమడుగు నర్సింహను ఆదరించండి

- సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం)భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండమడుగు నర్సింహను నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహను నియోజకవర్గ ప్రజలు ఆదరించాలన్నారు.

మిగతా 7లో...



పొరపాట్లకు తావు లేకుండా పనిచేయాలి

- నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా స్ర్కూటీని చేయాలి
- గుర్తుల కేటాయింపులో మార్గదర్శకాలను విధిగా పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో అరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలలో నామినేషన్‌ల ప్రక్రియలోనామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అభ్యర్థుల తుది జాబితా ప్రకటనలో పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో రిటర్నింగ్ అధికారులకు, సిబ్బందికి నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా తయారీ, పోస్టల్ బ్యాలెట్ గురించి తగు సూచనలు చేశారు.ఇప్పటివరకు అందిన నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిషన్ నిబంధనల ననుసరించి జాగ్రత్తగా ఈ నెల 13 న స్ర్కూటినీ చేయాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనల మేరకు పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం పోటీలో నిలిచే తుదిజాబితాను పొరపాట్లు లేకుండా తయారుచేయాలని దిశానిర్దేశనం చేశారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయింపులో గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు

మిగతా 7లో...



నా రాజీనామాతో ప్రగతి భవన్ గోడలు బద్ధలయ్యాయి..

- మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి అంటే ప్రాణమిచ్చే వాళ్లు లక్ష మంది ఉన్నారు ..
- మునుగోడు ఉపఎన్నికల్లో నైతిక విజయం నాదే..
- కూసుకుంట్ల వందసార్లు వచ్చినా..నేనొక్కసారి వచ్చినా ఒక్కటే

సీఎస్‌లో...



నాలుగేండ్లలో 400 ఎకరాలు కబ్జా

- సైదిరెడ్డిని గెలిపిస్తే పట్టా భూములు కూడా వదలడు
- 4 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రం
- కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సీఎస్‌లో...

నవతెలంగాణ
2
నల్లగొండ
సోమవారం నవంబర్ 6, 2023 www.navatelangana.com

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండకు చెందిన సుంకరబోయిన లక్ష్మి బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టగా ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు విషయం తెలుసుకున్న లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ నల్లగొండకు వెళ్లి లక్ష్మి కుమారుడు శివకు రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవరనరేష్, కర్నాటి నరేష్, రాసమల్ల శ్రీను, కందుకూరి శ్రీకాంత్, సంకొజు సతీష్,గుండ్ల సైదులు, మాదగోని కృష్ణ, అల్లి సుభాష్ పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాం

● **కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగులందర్ని రెగ్యులర్ చేస్తాం. ఉద్యోగులందరికీ ప్రతినెలా 1వ తేదీనే వేతనాలను అందిస్తామని నల్లగొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం 47వ వార్డులో ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. తొమ్మిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి కాలేశ్వరం కడితే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ఆరోపించారు.నాణ్యత లేకుండా ప్రాజెక్టులు కట్టడంతో కుంగిపోతాయని కేంద్ర జలవనరుల సంఘం ఇప్పటికే చెప్పిందని గుర్తు చేశారు.దీనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేసి సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.దీనిని బట్టి బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఒప్పందం కుదిరిందనేది అర్థమవుతుందన్నారు. ఆంధ్రా పాలకుల వలన తెలంగాణలో నీళ్లు, నిధులు నియామకాల సంబంధించి అన్యాయం జరుగుతుంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. దీనికి చలించిన సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని,తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ రాష్ట్రం చేస్తా అని చెప్పి తన కుటుంబాన్ని బంగారం చేసుకున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంతపాలన సాగిస్తున్నాడన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తుందని, మూడు మాసాలలోనే పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని, ఆరు గ్యారంటీ స్కీములను మొదటి కేబినేట్ సమావేశంలోనే అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు గ్రహీత రామాంజచార్యులు మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ముడంబై రామన్జచార్యులు గుండెపోటుతో హైదరాబాదులో మృతి చెందారు.ఆదివారం స్వగృమైన మిర్యాలగూడలోని సీతారాంపురం తీసుకురాగా పలువురు ప్రముఖులు మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. సంతాపం ప్రకటించిన వారిలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మెన్ సీడీ రవికుమార్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు సుబ్బారావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామలింగ యాదవ్ ,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నాగార్జున జగదీశ్చంద్ర, భావండ్లపాండు, సీనియర్ జర్నలిస్టు ఖాజా హామీదొద్దీన్, ఆయ్యూబ్, జిల్లా సాధన సమితి నాయకులు దశరథనాయక్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసచారి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.

నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలి

● **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



ఆరోగ్య కారణాన్ని సాకుగా చూపుతూ జిల్లాకు వచ్చిన వార్డెన్ అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేసి సూర్యాపేట జిల్లాకు రావాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆర్డర్ పంపినప్పటికీ నల్గొండ జిల్లా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నల్లగొండ జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సోషల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ సదరు వార్డెన్ డిప్యూటేషన్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సోషల్ వెల్ఫేర్ అధికారుల తీరు దేనికి సంకేతమని ప్రశ్నించారు.కార్యాలయానికి సంబంధించిన ఓ చిరు ఉద్యోగి కనుసన్నల్లోనే కార్యాలయం మొత్తం నడుస్తుందని, అతను ఏం చెబితే వచ్చిన అధికారులు అదే చేస్తున్నారని విమర్శించారు.సంబంధిత చిరు ఉద్యోగి సూర్యాపేట నుండి నిడమనూరుకు డిప్యూటేషన్‌పై వచ్చిన వార్డెన్ నుండి భారీగా ముడుపులు తీసుకొని అధికారులకు అందించి అతని డిప్యూటేషన్ రద్దు కాకుండా చేస్తున్నాడని విమర్శించారు.కార్యాలయంలో ఏ పని జరగాలన్న అతని చేతులు తడపాల్సిందేనని అతన్ని ఇతర ప్రాంతానికి వెంటనే బదిలీ చేయాలని పేర్కొన్నారు. ఈమధ్య కాలంలో అతనిపై ఓ వార్డెన్ కూడా ఫిర్యాదు చేయగా టీఎన్జీవో భవనంలో రాజీ కుదుర్చుకున్నాడన్నారు. మళ్ళీ ఎటువంటి తప్పు చేయనని ఒప్పుకొని మళ్లీ అదే పని చేస్తున్నాడని విమర్శించారు.డిప్యూటేషన్‌పై వచ్చిన వార్డెన్ విద్యార్థులను పట్టించుకోవడంలేదని, వారికి నాణ్యమైన భోజనాన్ని పెట్టడం లేదని, అలాంటి వారికి మరో మూడుహాస్టళ్లను ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించాలని ఆరోగ్య కారణాన్ని చూపుతూ నల్లగొండ జిల్లాకు బదిలీపై వచ్చి విద్యార్థుల ను నిర్లక్ష్యం చేస్తున్న వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

మునుగోడులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-మర్రిగూడ



నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్యగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను,ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో అయితగోని పాపయ్య, గ్రామ శాఖ రేణుకుంట్ల నరేందర్, ఏర్పుల మల్లయ్యపాక కిరణ్,ఏర్పుల వెంకటేశ్వర్లు, ఏర్పుల శేఖర్, ఏర్పుల కృష్ణ, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అండ ఉన్న వారిదే అధికారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జాతీయ, తెలంగాణ రాజకీయాల్లో, ఎర్రజెండా అండదండలు ఉండే పార్టీకి ప్రజలు ఆదరించి అధికార పీఠాన్ని ఇస్తారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వై ఎస్ . రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రస్తావన ఎర్రజెండా పార్టీలతో ఒప్పందంతోనే ప్రారంభమైందని, తాజాగా మునుగోడులో జరిగిన ఉపఎన్నికల్లో సైతం ఎర్రజెండా సత్తా ఏంటో ప్రజలు చూశారని పేర్కొన్నారు.కాంగ్రెస్‌కు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఆలోచన లేనట్టుందని అందుకే ఎర్రజెండా పార్టీలతో అవగాహన లేకుండానే పోటీకి సిద్ధమవుతున్నారన్నారు. ఎర్రజెండాను విస్మరిస్తే అధికారం కోల్పోవడం ఖాయమని హెచ్చరించారు.సీపీఐ(ఎం) బరిలో నిలిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తీసుకెళ్లడంతో పాటు తమ సత్తా ఏంటో చూపిస్తామని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్‌ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్, మాజీ మండల కార్యదర్శి గాలి నర్సింహ, చింతపల్లి బయన్ననన్నెసాబ్, కృష్ణారెడ్డి, దండు రవి, జాల యాదమ్మ, పంగ బిక్షం,కల్లూరి కంట్ల మహేశ్వరం, కొప్పు శ్రవణ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి మాడుగులపల్లి మండలపరిధిలోని కన్నెకల్, ఎర్రగొండపాలెం, నారాయణపురం, కేశవాపురం,మాచనపల్లి, గోపాలపురం, ధర్మపురం గ్రామాలలో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.సుమారు 200 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరారు.వారికి జయవీర్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు.కన్నెకల్ గ్రామంలో బీఆర్ఎస్‌మహిళా మండల అధ్యక్షురాలు మారేపల్లి లక్ష్మి సుధాకర్‌రెడ్డి,కేశవాపురం సర్పంచ్ నేర్మటి వెంకటరెడ్డి,కొంతమంది వార్డు సభ్యులకు కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. మా నాన్న కుందూరు జానారెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనబడుతున్నాయన్నారు.ఆయన చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఈరోజు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా రావడం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీ చెప్పే కల్లబొల్లి కబుర్లు నమ్మేటట్టు లేన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు..నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ మీద నమ్మకం ఉంచుకొని హస్తం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లెంల నర్సింహ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేపూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చింతరెడ్డి సైదిరెడ్డి,భాస్కర్, యాదయ్య, వెంకట్‌రెడ్డి, సతీష్, అశోక్ పార్టీ పాల్గొన్నారు.

వికలాంగులు మానసికంగా దృఢత్వం కలిగిన వారు



● **ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వికలాంగులు మానసికంగా దృఢత్వం కలిగిన వారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన వికలాంగుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వికలాంగులకు కేవలం 500 రూపాయల కోసం 500 సార్లు తిరిగితే సగం నొక్కి మిగతావి మాత్రమే ఇచ్చేవారన్నారు.అటువంటి దుర్మార్గపు నాయకుడు ఇప్పుడు మేకతోలు కప్పుకొని వస్తున్నాడని, అందరూ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చకిలం అనిల్‌కుమార్, సభాధ్యక్షులు కందుల లక్ష్మయ్య, పెరిక శ్రీనివాసులు, అంజిరెడ్డి, గుండబోయినఉపేందర్, గుర్రం నాగయ్య, దేవరకొండ వెంకన్న, చింతవెంకన్న, చిలుముల దేవేందర్, కొత్త వెంకన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
3
సోమవారం | నవంబర్ 6, 2023 | www.navatelangana.com

రాజ్యాంగం రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం..

సంతకాల సేకరణ

- **వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకపల్లి రాములు**

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాజ్యాంగం రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సామాజిక న్యాయం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు కోసం ఈరోజు నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం(bkmu) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (kvps) (dhps) సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ములకలపల్లిరాములు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు,దౌర్జన్యాలు పెరిగాయన్నారు.మోడీ సర్కారు మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు జరపాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా దళితులహక్కులను కాపాడాలని,ప్రయివేట్‌రంగంలో రిజర్వేషన్లు,ఎస్సీ, ఎస్టీ,సబ్‌ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు జరపాలని డిమాండ్ చేశారు



దళితుల హక్కులకోసం డిసెంబర్ 4వ చలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాదిగా కదిలి రావాలని పిలుపునిచ్చారు భారత రాష్ట్రపతికి కోటి సంతకాల మెమోరాండాన్ని అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు, నాయకులు నందిగామ సైదులు, తెలుగుదేశం మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు కందగట్ల అనంతప్రకాష్,రావుల సత్యం, లక్ష్మీ, చిలకరాజు శ్రీను, కుంకు తిరుపతయ్య, తరంగికృష్ణ,కోదాటి సైదులు, కొండఅంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఅర్ఎస్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి,ఎంపీపీ దర్శనాల అంజయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కిశోర్‌కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాముల అయోధ్య, పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ చైర్మెన్



చిప్పలపెల్లి మహేంద్రనాథ్,మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

యువత బీఎస్పీని ముందుండి గెలిపించాలి

- **నియంతపాలన నుంచి విముక్తి పొందాలి**
- **బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నియంత పాలన నుంచి విముక్తి పొందాలంటే యువత ముందుండి బీఎస్పీని



గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జానయ్యయాదవ్ కోరారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని నిర్వహించిన యూత్ సమావేశంలో ఆయన మాట్లాడారు.కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగ నియామకాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నిధులు,నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు ప్రజలు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంటుంటే, నల్లగొండ జిల్లాను జగదీశ్‌రెడ్డి కుటుంబం దోచుకుంటుందని ఆరోపించారు. 2014 ఎన్నికలకు ముందు జగదీశ్‌రెడ్డి పరిస్థితి ఏ విధంగా ఉంది, ప్రస్తుతం ఏ విధంగా ఉందో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఆలోచిం చాలని కోరారు.ఏమీ లేని స్థాయి నుంచి వచ్చిన మంత్రి రూ.1.50కోట్ల కారులో తిరుగు తున్నాడని, అభివృద్ధి ముసుగులో కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని ఆరోపి ంచారు. నూతనంగా నిర్మిం చిన ప్రభుత్వ కార్యాలయాల్లో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వకుండా తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఒక ఉద్యోగానికి 5 లక్షల రూపాయలు చొప్పున అమ్ముకున్న ఘనత జగదీశ్‌రెడ్డికే దక్కు తుందన్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు అమ్ముకోవడం నిజం కాకపోతే సూర్యాపేట పట్టణంలోని నడిబొడ్డున చర్చకు రావాలని డిమాండ్ చేశారు.సొంత నియోజకవర్గం కానప్పటికీ జగదీశ్‌రెడ్డికి రెండు పర్యాయాలు ఓట్లు వేసి సూర్యాపేట ప్రజలు గెలిపిస్తే మా సంపదను దోచుకొని ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు.రానున్న ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలంతా ఆలోచించి ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం పండగ లింగయ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి వట్టె రేణుకయాదవ్,కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్,గండూరి రాధిక రమేష్, ధరావత్ నీలాబాయి లింగానాయక్, సర్పంచులు కేశబోయిన మల్లయ్యయాదవ్, బోడపట్ల కవితశ్రీను, ఎంపీటీసీ ఇందిర, నాయకులు చాంద్‌పాషా, బాణాల విజయ్, సుంకరబోయిన రాజు, మీర్ అక్బర్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మట్టపల్లి ఉమా శ్రీనివాస్, బీఎస్పీ నాయకురాలు లలిత, కుంభంనాగరాజు, మందలింగరాజు, నెమ్మాది మల్సూర్, మోదాల విజయ్‌కుమార్, బీసీ లింగయ్య, జటంగి మహేష్, బారి అశోక్, స్టాలిన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమపథకాల అమలు సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.ఆదివారం తుంగతుర్తి పట్టణ కేంద్రానికి సంబంధించిన 231వ బూత్‌లో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు సంతోష్‌గౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు సీఎం కేసీఆర్ సారథ్యంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ ఉందన్నారు.పల్లె పట్నం గ్రామం తండా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయన్నారు.నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ కారు గుర్తుపై ఓటేసి మూడోసారి గెలిపించడం



ద్వారానే సాధ్యమవుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల నాగమల్లు, ఉప్పుల వీరయ్య, వీరయ్య, జవ్వాజి నాగరాజు, నారబోయిన అనిల్, నాగవెల్లి రమేష్,గుండెబోయిన రవి, మెంతబోయిన భిక్షం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

45వ వార్డు ప్రజలంతా బీఆర్ఏస్ వైపే

- **జగదీశ్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం**
- **బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారు రాజా**

నవతెలంగాణ-సూర్యాపేట

45వ వార్డు ప్రజలంతా బీఆర్ఎస్ వైపు ఉన్నారని, నాయకులు మారినంత మాత్రాన పార్టీకి నష్టం లేదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారు రాజా అన్నారు. ఆదివారం స్థానిక 45 వ వార్డులో పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ నివాసంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.వేల కోట్లతో జిల్లాను రాష్ట్రంలోనే మంత్రి జగదీశ్‌రెడ్డి అగ్రగామిగా నిలిపారని తెలిపారు.సీఎం, మంత్రి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్, మినీ ట్యాంక్‌బండ్, ఐటీ హబ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంతో జిల్లా రూపురేఖలే మారాయన్నారు. 24 గంటల విద్యుత్‌తో పాటు, మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందిస్తున్నారని కొనియాడారు.వార్డు ప్రజలంతా కలిసి మంత్రిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,45 వ వార్డు అధ్యక్షులు కుక్కడపుసాలయ్య,మాజీ కౌన్సిలర్లు ఉప్పల సంపత్ కుమార్, సయ్యద్ సలీం, నాయకులు నూకల వెంకట్ రెడ్డి, ముప్పారపు నాగేశ్వరరావు, కుక్కడపు బిక్షం,వెంకటేష్, దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, మిట్టపల్లి రమేష్ నల్లపాటి రమేష్, మంజుల, లతీఫ్ బాబా, పాపయ్య గౌడ్, రంగారావు పాల్గొన్నారు.



అభివృద్ధి రథసారథి గాదరిని గెలిపించండి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ తొమ్మిదేండ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలే నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని బీఆర్ఎస్ జిల్లా నాయకులు దూపటి రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.గాదరి శాసన సభ్యులుగా గెలిచిన 9 సంవత్సరాలలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు నియోజక వర్గానికి సాగు, తాగు నీరందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.మిషన్ భగీరథతో పాటు పాలేరు జలాలతో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మంచినీటిని అందిస్తున్నారని చెప్పారు.గతంలో సమైక్య పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం లో తాగునీటి కోసం, సాగునీటి కోసం రైతులు ప్రజలు ఎంతో ఇబ్బందులు పడేవారనిన్నారు.తుంగతుర్తి గడ్డపై మరోమారు గులాబీ జెండా ఎగరవేసి అభివృద్ధిని కొనసాగించడానికి ప్రతి కార్యకర్తా సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.



ఇంటర్నేషనల్ డిస్టిక్ ఇసామి గ్యాట్ అవార్డు పొందిన రామచంద్రయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

నిస్వార్థ సేవ, నిరాడంబరమైన జీవితం, నిరుపేదలకు అండగా నిలిచి అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్కై లక్ష మెదళ్లకు కదలిక గా మారి మందలో ఒక్కడు కాకుండా వందలో ఒక్కడుగా 2022- 2023 ఏడాది పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నో స్వచ్ఛంద సేవలు అందించి అందరి మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్న జలగం రామచంద్రయ్యకు ఆదివారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320ఎఫ్ ఇసామి గ్యాట్ అవార్డు హైదరాబాదు కొంపెల్లి కన్వెన్షన్‌లో ఆయన చేసిన సేవలను గుర్తించి పీఐడీ సునీల్‌కుమార్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు మంద పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, సభ్యులు లయన్ అయిత శ్రీనివాస్, కృష్ణమాచారి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గణేష్, లక్ష్మణ్, సోమేష్, సుందర్, కాకి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మోతె

తాటిచెట్టు పైనుండి కింద పడి గీత కార్మికునికి గాయాలైన సంఘటన ఆదివారం మండల పరిధిలోని రాఘవపురంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రాఘవపురం గ్రామానికి చెందిన బత్తిని కృష్ణయ్య రోజువారి వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో చేతులకు, కాళ్లకు, కడుపులో గాయా లయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.



నా రాజీనామాతో ప్రగతి భవన్ గోడలు బద్ధలయ్యాయి..

- మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి అంటే ప్రాణమిచ్చే వాళ్లు లక్ష మంది ఉన్నారు ..
- మునుగోడు ఉపఎన్నికల్లో నైతిక విజయం నాదే..
- కూసుకుంట్ల వందసార్లు వచ్చినా..నేనొక్కసారి వచ్చినా ఒక్కటే



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అసెంబ్లీలో అవకాశం దొరికినప్పుడల్లా నియోజకవర్గంలోని ప్రతి సమస్య మీద మాట్లాడిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నియోజవర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే నా చేతిలో ఉన్న ఎమ్మెల్యే పదవి రాజీనామా అస్త్రాన్ని వదిలితేనే ప్రగతి భవన్ గోడలు బద్దలై కేసీఆర్ మునుగోడు నియోజకవర్గ ప్రజల కాల దగ్గరికి వచ్చాడని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని తమ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి నియోజకవర్గంలోని ఏడుమండలాల నుండి వేలాది మంది తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ సమస్యల గురించి అసెంబ్లీలో కొట్లాడిన తప్పిస్తే మునుగోడు గడ్డ ప్రజలు ఎక్కడా తలదించుకునే పని చేయలేదన్నారు. పార్టీ మారినా మళ్లీ కాంగ్రెస్‌లోకే వచ్చినా.. నా ఏకైక లక్ష్యంకేసీఆర్ నియంత పాలనను అంతమొందించడమేనన్నారు.మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి అంటే ప్రాణమిచ్చే వాళ్లు లక్ష మంది ఉన్నారు.. రాజగోపాల్‌రెడ్డికి ప్రజాబలం ఉందన్నారు.ఒక ఎమ్మెల్యేని ఓడించేందుకు కేసీఆర్ ప్రభుత్వయంత్రాంగం వంద మంది ఎమ్మెల్యేను తీసుకొచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు.నా పదవి మునుగోడు ప్రజల కోసం వదిలిపెడితే మునుగోడు ప్రజలు ఎక్కడున్నారు అని అధికార యంత్రాంగం వంద మంది ఎమ్మెల్యేలు వచ్చి గట్టుప్పల్ మండలం, చండూరును రెవెన్యూ డివిజన్ చౌటుప్పల్లో వంద పడకల ఆసుపత్రి నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నా రాజీనామా ఫలితంగానే వచ్చాయని తెలిపారు. ఆ మూడు నెలలు నిద్రపోకుండా వందమంది ఎమ్మెల్యేలను నియోజవర్గంలో దింపి గల్లి గల్లిన ప్రజల కాళు వేళ్ళు పట్టుకున్న నా పైన అభిమానంతో ఈ కార్యక్రమంలో87 వేల ఓట్లు వచ్చాయంటే మొన్నటి ఉప ఎన్నికల్లో ఎవరు గెలిచారంటే నైతికంగా రాజగోపాల్‌రెడ్డి గెలిచారని ప్రపంచమంతా చెబుతోందన్నారు.ఇప్పుడున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల నియోజకవర్గానికి 100 సార్లు వచ్చినా ఒకటే..నేను ఒక్కసారి వచ్చినా ఒక్కటేనన్నారు.ఏ రాజకీయ సంచలనం జరగాలన్న.. రాజకీయ పెను తుఫాను రావాలన్నా మునుగోడు గడ్డమీది నుండే జరుగుతుందన్నారు. అభివృద్ధి అంటే సిరిసిల్ల సిద్దిపేట అభివృద్ధి చేస్తే రాష్ట్రమంతా చేసినట్లేనా అని ప్రశ్నించారు.లక్ష కోట్లు అప్పు చేసి కట్టిన కాళేశ్వరం ఎందుకు కుంగిపోయిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నీర్లకంటి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, చౌటుప్పల్ ఎంపీపీ తాండూర్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు , సర్పంచులు, ఎంపీటీసీలు , మాజీ సర్పంచులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి జోరుగా వలసలు

- దేవరకొండ ఖిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఎస్‌పీ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్‌తోపాటు 500 కుటుంబాలు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మండలంలోని గిరిజనగర్ తండాకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ నుంచి 50 కుటుంబాలు, గొట్టిముక్కల కాంగ్రెస్,బీజేపీ, సీపీఐ పార్టీలకు చెందిన 200 కుటుంబాలు, తెల్లఆవుల తండాకు చెందిన 100 కుటుంబాలు, కమలాపూర్ గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు.రెండురోజుల కింద కమలాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం తిరిగి మళ్లీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.అనంతరం దేవరకొండ పట్టణం ఈద్గా కమిటీ చైర్మెన్ సయ్యద్ అజీమ్ మొద్దీన్ ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్,వాడిత్య రమేష్,హన్మంత్ వెంకటేష్‌గౌడ్,జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ మహమ్మద్ రహత్‌అలీ, టీవీఎన్.రెడ్డి,రైతుబంధుసమితి మండల అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,మునికుంట్ల వెంకట్‌రెడ్డి,నేనావత్ కల్యాణ్‌నాయక్,వేముల రాజు, ఎంపీటీసీ బాద్యానాయక్, పద్మారెడ్డి, సర్పంచ్ రేపాని ఇద్దయ్య, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

అభివృద్ధికి బాటలు వేశా.. ఆశీర్వదించండి



- ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేశాను, మూడోసారిగా ఆలేరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,తనను ఆశీర్వదించాలని,రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ప్రచారంలో భాగంగా సాయి గూడెం, పట్టణంలోని పలు వార్డులలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మంగళ హారతులతో ఎమ్మెల్యేకు మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వాయిస్ చైర్మెన్, పోరెడ్డి. శ్రీనివాస్,పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి, కృష్ణ, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

తుర్కపల్లి: రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని బిఆర్ఎస్ లక్ష్యమని ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు ఆదివారం తుర్కపల్లి మండలం సీఎం దత్తత గ్రామం వాసాలమర్రిలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు రామ్ శెట్టి పల్లి, కొండాపురం, శ్రీనివాస్ పురం, గోపాల్పురం, నాగాయపల్లి తండా, నాగయ్య పల్లి , చిన్న లక్ష్మాపురం, మాదాపురం గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 24 గంటల ఉచిత కరెంటు రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని అన్నారు. మిషన్ భగీరథ మిషన్, కాకతీయ పథకాల లాంటి అనేక పథకాలను అమలు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ,జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరేణి నరసింహారెడ్డి ,ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్ ,సర్పంచులు పోగుల ఆంజనేయులు,, నాంసాని సత్యనారాయణ నాంసాని సత్యనారాయణ ,శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ మాజీ ఎంపీటీసీలు ఏసబోయిన రాజయ్య, ,మాజీ సర్పంచులు గోవిందు చారి, నర్సింలు ఉప సర్పంచ్ సీత రాజు, ఐఎంసి డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు,, నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, సింగం వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు కనక నాగరాజు ,గోనే జహంగీర్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- బీఆర్ఎస్‌లో 450 మంది చేరిక
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి చేస్తుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.ఆదివారం మిర్యాలగూడ పట్టణంతో పాటు వివిధ గ్రామాల చెందిన 450 మంది ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. వీరితో పాటు విశ్వకర్మ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు గులాబీ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు కేసీఆర్ ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పిస్తే సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. మాయమాటలు చెప్పే పార్టీలను నమ్మితే పథకాలు ఆగిపోతాయన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ నియోజవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు వచ్చే ఎన్నికల్లో గులాబీ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్,మున్సిపల్ వైస్‌చైర్మెన్ కుర్ర విష్ణు బీఆర్ఎస్ జిల్లా నాయకులు అన్న భీమాజీ నాగార్జునాచారి, రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఏ శక్తి అడ్డుకోలేదని భువనగిరి నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండాయేనని, జనం కాంగ్రెస్ పార్టీని ఎంతగానో ఆదరిస్తున్నారని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు అడ్డుకోలేరని నేను అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ఎంతగానో ఆదరిస్తున్నారని భువనగిరి నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఉప్పెనల వస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ప్రాజెక్టులు కట్టడం జరిగిందని కొన్ని ఏళ్ల గడిచినప్పటికీ నేటికి చెక్కుచెదరలేదని బిఆర్ఎస్ పాలనలో కట్టిన ప్రాజెక్టులు స్వల్ప కాలంలోనే నాణ్యత లోపాలతో ప్రమాదంలో ఉన్నాయని, కమిషన్ల కోసమే నాణ్యతకు తిలోదకాలిచ్చి ప్రాజెక్టులు కట్టారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు, విద్యార్థులు, యువత, జనం విసిగి వేసారి పోయారని కాంగ్రెస్ పాలనకోసం వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. అంతకుముందు మండలంలోని వివిధ గ్రామాల నుండి అదేవిధంగా భువనగిరిలోని 14 వార్డు హుస్నాబాద్ లింగరాజు పల్లి నుండి 50 మంది అక్కంపల్లి నుండి 25 మంది మండల కేంద్రంలోని కుల సంఘాల నుండి కుంభం సమక్షంలో పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమే

- తిరుమలాపూర్‌లో ప్రచారంలో బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి

ఈ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం తీర్మాలాపూర్ గ్రామం నుండి అభ్యర్థులు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బీర్లఐలయ్య మాట్లాడారు. పార్టీలో చేరినవారిలో వార్డ్ మెంబర్స్ మాదాపూర్ శంకర్, బోయిని కొండల్, కుర్మనీ సుజాత మల్లేష్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కే. బాలింగం చారి బీజేపీ నుండి రత్నాల వెంకటేష్ ఏమహేష్, టి. బాలకృష్ణ, మహేష్,. బాబు, మౌలానా, బాబు, సందీప్, రత్నాల సతయ్య, సుదీర్, రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి వర్కింగ్ ప్రసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ ధనవత్ శంకర్, డీసీసీ ఉపాధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, ఎంపీటీసీ లు వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ధోనికనా వెంకటేష్,మండల మహిళ శాఖ అధ్యక్షురాలు చైతన్య మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు వంగ నారాయణ రెడ్డి, ఊసర్పంచ్ సముద్రాల వెంకటేష్, మాజీ సర్పంచ్ వంగ రాజిరెడ్డి, ఐనలా మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, దోనికేనా జహంగీర్,సాయి చారి, హుస్సేన్, పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ నియోజకవర్గం తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం వేల కోట్ల రూపాయల నిధులతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగు నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని రూ.3,500 కోట్లతో నూతనంగా లిఫులు కాలువల సీసీ లైనింగ్ పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్యేగా సైదిరెడ్డి ఎన్నికైన తర్వాత గత 20 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు హుజూర్నగర్ నియోజకవర్గంలో జరిగాయి అన్నారు. టిఆర్ఎస్ మరో నేత గట్టు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సైదిరెడ్డి హయాంలోని హుజూర్నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరిగాయన్నారు. మూసి నరి నీళ్లను మళ్లించి నేరేడుచర్ల గరిడేపల్లి పాలకీడు మండలాలకు సాగునీటి సమస్య లేకుండా చూడాలని సైదిరెడ్డి ప్రణాళిక వేస్తున్నాడని ఆయన తెలిపారు ఈ పథకానికి కావలసిన నిధులను కూడా ప్రభుత్వం నుండి తెచ్చే శక్తి ఆయనకు ఉందన్నారు హుజూర్ నగర్ అభివృద్ధి సైదిరెడ్డి తోనే సాధ్యమన్నారు వేముల శేఖర్ రెడ్డి తదితర బిజెపి నాయకులు ఎమ్మెల్యే సైదిరెడ్డి టిఆర్ఎస్ జెండాను వేసి ఆహ్వానించాడు ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తున్నదని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌కి మద్దతుగా ప్రైవేట్ విద్యుత్ కార్మికులు రెండోసారి కోదాడ గడ్డ పైన గులాబీ జెండా ఎగరేయాలని తీర్మానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషిచేశామన్నారు. అతి తక్కువ కాలంలో అని రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు కార్మికులను సైతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి ఆత్మ గౌరవాన్ని మరింత పెంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంపటి మధు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగారెడ్డి

- అందరికీ సుపరిచితుడు 'రంగన్న'



నవతెలంగాణ-మిర్యాలగూడ

నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికలలో పోటీ చేయనున్న సీపీఐ(ఎం) అభ్యర్థుల తొలి జాబితాను ఆదివారం ఆ పార్టీ కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 14 మందితో కూడిన జాబితాను ప్రకటించారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా జూలకంటి రంగారెడ్డి పేరును ఖరారు చేశారు.పరిచయమే అక్కర్లేని రాజకీయ నేపథ్యం, మిర్యాలగూడనియోజక వర్గంలోనే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోనే కార్మిక, కర్షక, నాయకునిగా 'రంగన్న'కు పేరు ఉంది.1994 నుంచి ఇప్పటికి జరిగిన శాసనసభ ఎన్నికలలో ఆరు సార్లు పోటీ చేసి 'మూడుసార్లు ఎమ్మెల్యే'గా గెలుపొందిన విషయం తెలిసిందే. 2023 నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రంగారెడ్డి పార్టీ నుంచి మరోసారి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వద్దకు వచ్చిన ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు కృషి చేసే నాయకునికగా రంగన్నకు మంచి పేరు ఉంది.

నాలుగేండ్లలో 400 ఎకరాలు కబ్జా

- సైదిరెడ్డిని గెలిపిస్తే పట్టా భూములు కూడా వదలడు
- 4 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రం
- ఎకరానికి నీళ్లివ్వకుండానే కాళేశ్వరం కూలిపోయింది
- కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-చింతలపాలెం

గడిచిన నాలుగేండ్లలో ఎమ్మెల్యే సైదిరెడ్డి దాదాపు 400ల ఎకరాలను కబ్జా చేశారంటూ ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ బూత్‌స్థాయి, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సారి సైదిరెడ్డి గెలిస్తే పట్టా భూములు కూడా వదలడని, ఎమ్మెల్యే సైదిరెడ్డి నియోజకవర్గంలో ఉన్న ప్రజలపై పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు పెట్టించాడన్నారు. తెలంగాణ రాష్ట్రం 4 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, కాళేశ్వరం ప్రాజెక్టు ఎకరం నీళ్ళు పారకుండానే కూలిపోయిందన్నారు. చింతల పాలెం మండలంలో ఆర్అండ్ఆర్ సెంటర్లు కొత్త చట్టాలు తెచ్చి, అభివృద్ధి చేశాం అని, ఇప్పుడు అవి జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్ లా ఉన్నయానీ గుర్తు చేశారు. 60 యేండ్ల క్రింద నిర్మాణం చేపట్టిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్న బి.ఆర్.యస్ నాయకులకు సిగ్గుండాలి అని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద కుడి, ఎడమ కాల్వల నుండి 24 లక్షల ఆయ కట్టు సాగులో ఉందని ఎడమ కాల్వ కింద 12 లక్షల ఆయకట్టు సాగు అవుతోందని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కింద లక్ష కోట్ల దోపిడి చేసి ఒక్క ఎకరం నీళ్ళు పారకుండా నే మేడి గడ్డ ప్రాజెక్టు కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రం 69 వేల కోట్ల అప్పుల్లో ఉందని అన్నారు. మిషన్ భగీరథ పేరుతో40 వేల కోట్లు తో శుభ్రమైన నీరు ప్రతి ఇంటికి తెలంగాణ లో ఇస్తున్నామని పార్లమెంటు లో ప్రస్తావించారనీ, గ్రామాల్లో ఎక్కడ మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా ఖచ్చితంగా 6 హామీలను అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు. చింతలపాలెం గ్రామం నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు జరిగినాయి మొదటగా గుజ్జుల రామిరెడ్డి, చింతల చెరువు కొండలు, చింతలచెరువు వీర్రాజు, ఎగుటి నాగరాజు, ఎగుటి వీరయ్య, మొర్రిమేకల శివాజీ, కాకునూరి నర్సిరెడ్డి, కందుల కోటిరెడ్డి, కుంకాల బాలకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అప్పిరెడ్డి, మండల అధ్యక్షుడు కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి లకావత్ సైదులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కాంగ్రెస్‌లోకి చేరిన తొండపు సతీష్ కుమార్, అతని అనుచర వర్గం

కోదాడరూరల్: తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొండపు సతీష్ ఆయన అనుచరులు సుమారు 500 మంది ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తొండపు సతీష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ మాట్లాడారు. ఇటీవల కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోదాడకు వచ్చి నాగార్జునసాగర్ డ్యాం ఇక్కడ కట్టాలి అక్కడ కట్టాలి అని నిస్సిగ్గుగా మాట్లాడిండు అంటే నువ్వు కట్టిన డ్యామ్ కూలిపోతుంటే 60 ఏళ్ల క్రితం కట్టిన సాగర్ డ్యాం నుండి కాపుగల్లుకు ఇంకా నీరు వస్తుందని అన్నారు. భారతదేశంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పరువు తీసింది అని లక్ష కోట్ల రూపాయల వ్యయంతో కట్టిన డ్యాం కూలిపోతుంటే నిర్లక్ష్యంగా మాట్లాడడం అవివేకం అని అన్నారు. డ్యామ్ కింద ఇసుక కదిలింది అందుకనే డ్యాం కదిలింది అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న నాగార్జునసాగర్ ,శ్రీశైలం, శ్రీరాంసాగర్, పోచంపాడు ఏ డ్యాం చూసిన 60 ఏళ్లు దాటినాయి అని అవి చెక్కు చెదరకుండా ఎంత ఆయకట్టుకు నీరు ఇవ్వాలో అంత ఆయకట్టుకు నీళ్లు అందిస్తున్నాయని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోవడం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ క్రింద నలభై వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మేడిగడ్డ ప్రాజెక్టు లను కట్టడం కోసం లక్షల కోట్ల రూపాయలు మన జీవితాలను తాకట్టు పెట్టి బ్యాంకుల నుండి అప్పు తీసుకుని వచ్చి మేడిగడ్డ ప్రాజెక్టు మిషన్ భగీరథ కాంట్రాక్టర్లకు ఇచ్చి వారు లాభం పొందారు. పార్లమెంట్లో తెలుపుతూ నూటికి నూరు శాతం మిషన్ భగీరథ నీరు కోసం ప్రతి ఇంటికి ఏర్పాటు చేశారని తెలిపారని అన్నారు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు అధికంగా పెరిగాయఅని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు వేనేపల్లి చంద్రరావు, పద్మావతి రెడ్డి, మహబూబ్ జానీ, వెంకటరత్నం బాబు, ముత్తవరపు పాండురంగారావు, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, పందిరి నాగిరెడ్డి, కే ఎల్ ఎన్ ప్రసాద్, వెంకటాచారి, పలు మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ ధరావత్ కైలా, స్వామినాయక్

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదా నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక 7వా వార్డు కౌన్సిలర్ ధరావత్ కైలా స్వామి నాయక్ వారి అనుచరులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 9 ఏళ్లగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గిరిజనులను మోసం చేసింది అన్నారు. కేవలం ఓట్ల కోసమే అధికార పార్టీ రాజకీయం చేస్తుంది తప్ప గిరిజనుల సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదన్నారు. దారి పొడవునా గిరిజనులు ఘన స్వాగతం పలుకుతూడీజే మోతలతో గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో సైదా నాయక్,పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,వంటి పులి వెంకటేష్, శంకర్ నాయక్, రామిశెట్టి. హరిప్రసాద్, బిక్షం, వాల్యా నాయక్, రాజు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కుంభం గెలుపు కోసం పాదయాత్ర

నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని రుద్రవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నాడు గ్రామంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు పాదయాత్రను చేపట్టినారు. సందర్భంగా వారికి బీబీనగర్ మండల కేంద్రంలో నాయకులు పొట్టొళ్ళ శ్యామ్ గౌడ్, గోళి నరెందర్ రెడ్డి లు వారికి ఘన స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సంఘం నాయకులు రాజేందర్ నాయక్, సతీష్ నాయక్, సోమశివ, బండారి కిషోర్ గౌడ్, మహేష్, గౌడ్, వెంకటేష్, మురళీధర్ రెడ్డి, లక్ష్మణ్, బాలరాజు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో వ్యక్తిగత దూషణలూ నేరమే

నవతెలంగాణ-భువనగిరి రూరల్



అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ఈనెల 3వ తేదీన ప్రారంభమైంది. నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో రాజకీయ పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అదే సందర్భంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు ఒకరు ఒకరు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తాజాగా సోషల్ మీడియా వేదిక ఇది పార్టీల అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో ఒకరిపై ఒకరు కుల, స్థానిక పరమైన అంశాలపై చర్చిస్తున్నారు. ఎవరైనా హద్దు దాటితే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయవచ్చు. అందుకోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేక ట్రోల్ ఫ్రీ నెంబర్, యాప్ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

అభ్యర్థులు కూడా హద్దులు దాటొద్దు..

అభ్యర్థులు కులాలు, జాతుల మధ్య, మతపరమైన, భాషా పరమైన స్థానిక పరమైన అంశాలపైన రెచ్చగొట్టేలా ద్వేషాన్ని పెంచేలా మాట్లాడకూడదు. ప్రత్యర్థి పార్టీలు విధానాలు, కార్యకలాపాలపై మాత్రమే విమర్శలకు పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితంపై విమర్శలు, అనవసర ఆరోపణలు చేయకూడదు. శాంతియుత గృహ జీవనం ప్రతి వ్యక్తి హక్కు, వ్యక్తుల ఇంటిముందు వ్యతిరేక ప్రదర్శనలు పికెటింగ్లు దిగడం ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించడమే అవుతుంది. పార్టీ జెండాలు పాతడం, బ్యానర్లు కట్టడం, నోటీసులు అతికించడం, నినాదాలు రాయడం, ఇతర పనులకు స్థల భవన యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఇతర పార్టీలు నిర్వహించే ఊరేగింపులు, సమావేశాలను భగ్నం చేయడం, అడ్డంకులు సృష్టించడం, భౌతిక దాడులకు దిగడం లాంటి చర్యలు ఎన్నికల నియమవలికి పూర్తిగా విరుద్ధం. ఒక పార్టీకి సంబంధించిన బ్యానర్, పోస్టర్లను మరో పార్టీ తొలగించడం నేరమవుతుంది. ఉల్లంఘనను జరిగినట్లు గుర్తిస్తే 1950టోల్ఫ్రీ లేదా సివిజిల్యాప్లో ఫిర్యాదు చేయవచ్చు.

కాంగ్రెస్లో చేరిన మాజీ కౌన్సిలర్, సర్పంచులు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలో 30వ వార్డ్ పహాఢీనగర్ మాజీ కౌన్సిలర్ లయిఖ్ అహ్మద్, హుస్నాబాద్కి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తుమ్మెటి పాండు ఆదివారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. వారితో పాటు అహ్మద్ బబ్బు, తుమ్మెటి వెంకటేష్, పల్లపు గణేష్, మర్రి అశోక్, ఆకుల వెంకటేష్ మందాసు సుదర్శన్ తో పాటు మరో 150 మంది కాంగ్రెస్ లో చేరారు. వారంతా కాంగ్రెస్ గెలుపుకై కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబా, నసిర్ లు వారి వెంట ఉన్నారు.

బీబీనగర్ మండలం రావి పహాడ్ సర్పంచ్ ఆవుర్ల పద్మ శ్రీశైలం యాదవ్, గొల్ల గూడెం సర్పంచ్ గుండబోయిన రమేష్ యాదవ్లు కుంభం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వారితో పాటు పీఏసీఎస్ డైరెక్టర్ బానోత్ మదన్ రావి పహాడ్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కొత్త జ్యోతి, కొసని బాలయ్య బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అవుర్ల రమేష్ యాదవ్ మరియు వారితో పాటు 30 మంది సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మగ్దుంపల్లి ఎంపీటీసీ జిట్టా రజిత -అమరేందర్ రెడ్డి, శెట్టి రాముయాదవ్, మందాడి వెంకట్ రెడ్డి, పర్వతం కుమార్, కోసని సాయి, గజ్జి సాయి ఉన్నారు.

కేసీఆర్ పెద్దబిడ్డ సునీతక్కను గెలిపిద్దాం

నవతెలంగాణ-రాజపేట

కేసీఆర్కు పెద్దబిడ్డ లాంటి సునీతక్కను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు సూచించారు. ఆదివారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలేరు అభివృద్ధి జరుగుతుందంటే కేసీఆర్ సారథ్యంలో సునితక్క నిర్దేశంలోనే అని, ఆలేరు నలుదిశలా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ముచ్చటగా మూడో సారి సునితక్కను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్ర సిద్ధిరాములు, బిఆర్ఎస్ రాజపేట మండల యువజన విభాగం అధ్యక్షులు, పల్లె సంతోష్, కటకం వెంకటేష్, రఘునాథ్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, కటకం స్వామి, నల్ల అశోక్, శ్రీశైలం పులి శ్రీకాంత్, కాకరాజు శ్రీను పులి నవీన్ కుమార్, తుంగ అక్షయ్ కుమార్, వెంకటేష్, పోచయ్య ,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో పలువురి చేరిక

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట కాంగ్రెస్ నాయకులు గౌటే శ్రీనివాస్, గౌటే సాయి బిజెపి యూత్ నుండి రంగల్ల కిరణ్ లు ఆదివారం డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరాగా వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ సందేల వెంకటేశం, ఆలేరు మార్కెట్ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లకుదురు రాజు, మండల యువజన విభాగం సెక్రెటరీ జనరల్ గజ్జల రాజు, ఆకిరెడ్డి నరసయ్య, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కోయ బాలరాజు, ఎర్రోళ్ల కరణ్ పెద్దోళ్ల కిరణ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్లో చేరిన పీఏసీఎస్ వైస్చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్రూరల్

చౌటుప్పల్ పీఏసీఎస్ ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్య గౌడ్, స్వాములవారి లింగోటం ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్,మాజీ సర్పంచ్ చెన్నగోని విజయలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ ఆకుల అశోక్ బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ప్రస్తుత వార్డు మెంబర్లు కార్యకర్తలు నాయకులు 100 మంది మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్లో చేరారు.ఈ సందర్భంగా చెన్నగోనిఅంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియమ్మ రుణం తీర్చుకుంటామని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఇంటి ఇంటికి తీసుకెళ్తామని మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొన్నారు.

సేవ ద్వారా ప్రజల గుండెల్లో నిలిచారు

- ఆలేరు విస్తృత ప్రచారంలో బీర్ల ఐలయ్య భార్య అనిత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శిగా, బీర్ల ఫౌండేషన్ ఏర్పాటు చేసి,తన భర్త బీర్ల. ఐలయ్య ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆపద వస్తే నేనున్నానంటూ సేవలందించి, ప్రజల గుండెల్లో స్థాయిగా నిలిచారని, ఆలేరులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిర్లా. ఐలయ్య. సతీమని బీర్ల.అనిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల. ఐలయ్య గెలుపు కోరుతూ బిర్లా. అనిత, ఆదివారం పట్టణంలోని జంగాల కాలనీ 3,4 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. తన భర్తని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ పట్టణ ఓటర్లను స్వయంగా కలిశారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి అని ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తాడని చెప్పుకొచ్చారు. మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు,కె. నిర్మల, పోరల్ల .సతీష్ కుమార్, శ్రీలత, పాము. అనిత, వి.ఉప్పలయ్య, మోతే వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, సంతోష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి ఎంపీపీ సస్పెండ్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ఆమె భర్త ప్రేమ్ చందర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఇద్దరు పార్టీ నియమ, నిబంధనలు ఉల్లంగించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పనిచేయకపోగా, అవతలి పార్టీకి సహకరిస్తున్నారని చెప్పారు. ఇప్పటి నుంచి వాళ్లకు, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సుమలత ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని సింగారం గ్రామంలో ఆదివారం ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చేయి గుర్తుకు ఓటు వేస్తే తలరాత మారనుందన్నారు. రాజపేట మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పి. రామ్ రెడ్డి ,జి. రాజు, ఎం. శ్రీనివాస్, ఎస్కే షరీఫ్, ఎం. పోచయ్య, కే. సంతోష్ రెడ్డి, బి. సాయికుమార్, ముజఫర్, ఎస్. మల్లేశం తదితరులున్నారు.

ఎమ్మెల్యే బరిలో ముగ్గురు బీచ్ మహల్ విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో బీచ్ మహల్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ముగ్గురు విద్యార్థులు నేడు భువనగిరి శాసనసభ్యునిగా వివిధ పార్టీల తరఫున పోటీ చేస్తున్నారు. వీరు ముగ్గురూ విద్యార్థి ఉద్యమాలలో పాల్గొన్నవారే. బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి, సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ, శివసేన బలపరిచిన తెలంగాణ పునర్నిర్మాణ సమితి అభ్యర్థి పూసా శ్రీనివాస్లు పోటీ చేయడం పట్టణంలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వీరు నాడు జరిగిన విద్యార్థి ఎలక్షన్లలో రాజకీయ ప్రసంగాలు విని చైతన్యమైన వారే. పూస శ్రీనివాస్ హైస్కూల్ విద్యార్థి సంఘ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కొండమడుగు నరసింహ ఎస్ఎఫ్ఐ హైస్కూల్ కమిటీ అధ్యక్షులుగా పని చేశారు.

బీఆర్ఎస్లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



చందుపట్ల మాజీ సర్పంచ్ డీసీసీ సెక్రెటరీ చిన్నం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో 150 మంది నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిన్నం శ్రీనివాస్ మాట్లాడారు. భువనగిరి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచిన పైళ్ళ శేఖర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించే దిశగా పనిచేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేరిన వారిలో వల్లపు నరసింహ యాదవ్, సుబ్బురు బీరప్ప, కంకల ఐలయ్య, సిరికొండ ఉప్పలమ్మ,గాజరాజు లక్ష్మి, చిన్నం వీరమ్మ దుగ్యాల సువర్ణ, పన్నీరు లక్ష్మి, కంకల ఐలయ్య, గజరాజు రాజయ్య, రాచమల్ల నరేష్,దంతూరి శివప్రసాద్, చిన్నం సత్తయ్య,కంకల నరసయ్య, చిన్నం ఆంజనేయులు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, చందుపట్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గురి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, సర్పంచ్ చిన్నం పాండు, బిఆర్ఎస్ నాయకులు కేశపట్నం రమేష్, కంకల కిష్టయ్య, జక్క రాఘవేందర్ రెడ్డి, నోముల కృష్ణారెడ్డి, జమ్ముల రమేష్, మాయా బాల్ నరసింహ, మందాడి సిద్ధారెడ్డి, సుబ్బూరు బీరప్ప, కంకల మహేష్ , సుబ్బురు చిన్న బీరప్పలు పాల్గొన్నారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

సోమవారం | నవంబర్ 6, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.చింతపల్లి టీడీపీ మండల అధ్యక్షులు యాచారపు రవీంద్రగౌడ్ ఆ పార్టీ రాజీనామా చేసి అనంతరం బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మొత్తంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం లేదన్నారు.బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని వారన్నారు.రవీంద్రగౌడ్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో బాలునాయక్‌ను గెలిపించుకుంటామన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ మాట్లాడుతూ ఇంకా 23 రోజులు మాత్రమే మిగిలిందని, ప్రత్యేక కార్యకర్త సైనికులాగా పనిచేసి దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్‌ప్రెసిడెంట్ దొంతం సంజీవరెడ్డి, వింజమూరు మాజీ సర్పంచ్



వాంకుడోతు శక్రునాయక్, గజ్జెల వెంకట్‌రెడ్డి, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు పెరుమాల



నకిరేకల్‌లో..

నాగయ్య, పైల పద్మా వెంకటేశ్వర్లు, కందికంటి జ్యోతి పిచ్చయ్య, గుడ్డేటి లక్ష్మీ కృష్ణ, కట్ట ధనరాజ్‌తో పాటు యువకులు గాదరి మోహన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల శ్రీను, వార్డు సభ్యులు కందికంటి సంధ్యా అంజయ్య, ఎస్‌ఎంసీ చైర్మెన్ సురేష్, ఎస్సీ సెల్ మండల నాయకులు బుల్లితు లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ గుండాల సోమయ్య పాల్గొన్నారు.

అదేవిధంగా కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేముల వీరేశం గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. చేరుకు సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జెల్లా నవీన్, చిత్తూరు సాయి, చేరుకు సురేష్, కానుగు మనోజ్, పవన్, భాను, తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి:మండల పరిధిలోని ఔరవాణి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముప్పిడి యల్లయ్య, వార్డుసభ్యులు ముప్పిడి రవి, బొప్పని రఘురామ్, రజాక నాయకులు నడిగోటి పాపయ్య, వెంకటయ్య, అంజయ్య, ముత్తయ్య, యాదయ్య, శ్రీను, నాగరాజు, సైదులు, లింగస్వామి, దామోదర్, యల్లయ్య, నర్సింహ, రవి, గణేష్, శ్రీశైలం, వెంకన్న,రాము, లక్ష్మణ్, రాజేందర్‌రెడ్డి 200 మంది.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా ఎడవల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బీసీ సంఘం అధ్యక్షుడు తుపాకుల వెంకన్న, నెమ్మని గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు, గోపలాయపల్లి గ్రామానికి చెందిన యూత్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

చిట్యాలటౌన్:చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు శివనేనిగూడెంకు చెందిన బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు నూతి సైదులు ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేసి తన బృందంతో నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ ప్రతి కార్యకర్తా సైనికుల్లా పని చేసి తన గెలుపు కోసం కృసి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతి రేణుక,రుద్రవరం లక్ష్మమ్మ,రుద్రవరం రాములు, సహదేవులు, సైదులు, రుద్రవరం స్వామి, కృష్ణ, బాబు,రుద్రవరం వినయ్,మధు,శివరాత్రి ముత్తయ్య,దేవనాక పాండు, ఎదగాని కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చర్చి, దేవాలయాల నిర్మాణానికి విరాళం అందించిన ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు

మాడుగులపల్లి : మండలంలోని కల్వల పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న చర్చి నిర్మాణం కోసం ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు ఆదివారం రూ.1,00,116 తమ వంతు సాయంగా తన గౌరవ వేతనం నుండి అందజేశారు.బొమ్మకల్, భీమనపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయ నిర్మాణం, బొడ్రాయి ప్రతిష్ఠ కోసం రూ.50116 అందజేశారు.బొమ్మకల్ చర్చ్ ప్రహరీ నిర్మాణం కోసం రూ.80 వేలు, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ కోసం రూ.10వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు,చర్చి పాస్టర్ రేవ.నకిరేకంటి హరిబాబు ,గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య, నాయకులు నాంపల్లి జగన్, వార్డుసభ్యులు దాసరి వెంకన్న, చిట్యాల వెంకన్న, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

చిరుమర్తి గెలవాలని శ్రీశైలంలో పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వరాల దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నకిరేకల్‌లో గెలిచేది చిరుమర్తి అని పేర్కొన్నారు.

జగదీశ్‌రెడ్డిది మూడో స్థానమే

కాంగ్రెస్‌లో చేరిన చిట్యాల మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టును అడ్డుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో మూడో స్థానానికి పంపిస్తానని,సైకిల్ మీద తిరిగిన జగదీశ్‌రెడ్డి రూ.5 వేల కోట్ల ఆస్తులు వెనకేసుకున్నాడని,సూర్యాపేటలో నేను కూడా ప్రచారం చేస్తాను.చిరుమర్తి లింగయ్య ఎక్కడి నుంచి వచ్చాడో అక్కడికే పంపిస్తానని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డితోపాటు మరి కొంతమంది ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సంగతి నియోజకవర్గ ప్రజలే చూసుకుంటారు. నకిరేకల్ నియోజకవర్గంలో వేముల వీరేశం విజయం ఎప్పుడో ఖాయమైందన్నారు. నల్లగొండలో 12 కు 12 స్థానాలు కాంగ్రెస్ విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారంతో నకిరేకల్ నియోజకవర్గంలో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నం పెట్టిన కోమటిరెడ్డి బ్రదర్స్‌పై నోటి దురుసుగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. అతని మాటలను పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని అతనికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, మదర్‌డెయిరీ మాజీచైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి, పెద్దకాపర్తి ఉపసర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేష్, జిట్టా చంద్ర కాంత్,.చిట్యాల మండలానికి సంబంధించిన 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

పొరపాట్లకు తావు లేకుండా పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రకారం కేటాయించాలన్నారు. అభ్యర్థుల తుది జాబితా ఆధారంగానే బ్యాలెట్ పత్రాలు ముద్రణ జరుగుతుందని చెప్పారు.అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు.ఎన్నికల విధుల్లో ఉన్న పీఓ,ఏపీఓ, ఓపీఓలకు ఈ నెల 6, 7వ తేదీలలో జరుగనున్న రెండవ విడత శిక్షణలో ఫారం 12ను అందచేసి పూర్తిగా అన్ని వివరాలతో నింపిన వాటిని సేకరించాలన్నారు.మూడో విడత శిక్షణలో శిక్షణా కేంద్రంలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నకిరేకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారులు రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ..

కొండమడుగు నర్సింహను ఆదరించండి

మొదటి పేజీ తరువాయి...

ప్రజా ఉద్యమాలను ప్రజల గొంతుకను శాసనసభలలో వినిపించేందుకు నర్సింహకు అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. భువనగిరి నియోజకవర్గంలో నిరంతరం ప్రజా సమస్యలపై పని చేసే సీపీఐ(ఎం)కు ఓటు అడిగే నైతికహక్కు ఉందన్నారు.ప్రజలు సీపీఐ(ఎం) పోరాటాలను బలపరిచే విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఊహ తెలిసినప్పటినుండి నర్సింహ విద్యార్థి, యువజన, కళాకారుల , వ్యవసాయ కూలీల సమస్యల మీద అనేక పోరాటాలు చేసిన అనుభవం కలిగిన వ్యక్తిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే తన ఎజెండాగా పెట్టుకొని పనిచేస్తున్నారన్నారు.భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించడంలో, మూసీజల కాలుష్యాన్ని అరికట్టడంలో, జిల్లా సమగ్రాభిభివృద్ధి సాధనకై అనేక పోరాటాలు నిర్వహించిన వ్యక్తిగా ప్రజల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ కొండమడుగు నర్సింహ పేద బడుగు, బలహీన వర్గాల సమస్యల ప్రతినిధిగా నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజల తలలో నాలుకగా మెలిగిన వ్యక్తిగా ప్రజల ముందుకు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తున్నారన్నారు. ప్రజలు ఆయన్ను ఆదరించి మీ అమూల్యమైన ఓటును వినియోగించుకొని సీపీఐ(ఎం)సుత్తికొడవలి నక్షత్రం గుర్తు మీద ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, నాయకులు సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, దయ్యాల నర్సింహ, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, బోలగాని జయరాములు,వనం రాజు, ఈర్లపల్లి ముత్యాలు,బోడ భాగ్య, సందేల రాజేష్, అన్నంపట్ల కృష్ణ, గాడి శ్రీనివాస్, నాయకులు బండారు శ్రీరాములు, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, గుండు నర్సింహ, గూడూరు బుచ్చిరెడ్డి, కొండ అశోక్, గందమల్ల మాతయ్య, కల్లూరి నాగమణి, లలిత, కొండమడుగు నాగమణి, మంచాల మధు,రాంచంద్రం, ఉమర్, కోట రామచంద్రారెడ్డి, బర్ల వెంకటేష్, కవుడే సురేష్ పలేర్ల అంజయ్య, కుకూట్ల కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వీవీఆర్ విష్ణు సాయికాటన్ ఇండస్ట్రీస్ అధినేత వెంకట్‌రాములు అన్నారు.ఆదివారం చింతపల్లి మండలకేంద్రంలో పలు పార్టీల నుంచి జాయినింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా పనిచేస్తుందని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆసరా పెన్షన్ ఎక్కడా లేదన్నారు.ప్రతిఒక్కరూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. దేవరకొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

రామానుజాచార్యులు అకాల మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-హాలియా

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మాజీ హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడుంబై రామానుజాచార్యులు అకాల మరణం పట్ల పీఆర్టీయూటీఎస్ అనుముల, పెద్దవూర, తిరుమలగిరి సాగర్ శాఖల ఆధ్వర్యంలో హాలియా పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నెమలి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మందాసైదులు, రావు గౌతమ్ మాట్లాడారు.ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షులు వాసుదేవుల పుల్లారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేదరిదేవేందర్, ఉపాధ్యక్షులు ఇరుమాది పాపిరెడ్డి, తిరుమలగిరి సాగర్ అధ్యక్షులు మొక్క పరుశరామ్‌గౌడ్, లెక్చరర్ కంభంపాటి లక్ష్మణ్,వాసుదేవుల ఉపేందర్‌రెడ్డి,మాలే అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో పోలీసుల కవాత్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి, గుడి తండా, ఘజినగర్ ,చింతచెట్టు తండా గ్రామాలలో ఆదివారం సిఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పోలీస్ సిబ్బందితో కలిసి ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ బలగాలతో అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ వ్యవస్థపై భరోసా కల్పించడం కోసం ఈ ఫ్లాగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వేసుకునే విధంగా పోలీసులపై నమ్మకం కలిగి ఉండే విధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరబాబు పోలీస్ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాలి

- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు- గమనం- గమ్యం
- చర్చా వేదికలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రాథమిక విద్య ప్రయివేట్ లేకుండా పూర్తిగా ప్రభుత్వ



ఆధ్వర్యంలో ఉండాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు- గమనం- గమ్యం అనే అంశంపై జరిగిన చర్చావేదికలో ఆయన మాట్లాడారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులను ఇవ్వాలని, విద్యాహక్కు చట్టంలో ప్రాథమిక పాఠశాలలకు ,విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా హైస్కూల మాదిరిగా ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, స్కాం రేంజర్ కం అటెండర్ ఉండే విధంగా మార్పు చేస్తూ సిబ్బందిని కేటాయించాలన్నారు.1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులు సిలబస్ మార్పు చేయాలని డిమాండ్చేశారు.ప్రయివేట్ పుస్తకాల మాదిరిగా రైమ్స్, చిత్రాలు, అభ్యాస కృత్యాలు అనుకూలంగా మార్పు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు పరిపూర్ణ సాంకేతిక శిక్షణ, ప్రతి ప్రాథమిక పాఠశాలకు తగు సాంకేతిక పరికరాలను ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు కల్పిస్తూ తరగతి ఒక గది, ఆటస్థలం ఉండాలన్నారు .పేద ,ధనిక తారతమ్యం లేకుండా అందరూ ఒకే రకమైన పాఠశాలలో అభ్యసించాలని,సిలబస్ కూడా ఒకటే ఉండాలన్నారు .ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బలోపేతానికి చేయాల్సిన అంశాలపై చర్చించారు.అనంతరం టీఎస్యూటీఎఫ్ సభ్యులు అనుముల పూరి రేణుక ఇటీవల మృతి చెందినందున ఎఫ్డబ్ల్యూఎఫ్ నుండి 6 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్లనర్సింహ, ఎస్జీటీ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు, జిల్లా ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ గ్యార నర్సింహ, జిల్లా కార్యదర్శి తావూరియా, సతీష్, చిన్న ముత్యాలు,టీటీడబ్ల్యూ ఆర్జేసీ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి, హరేందర్రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మరోమారు మీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించండి

- గ్రామాలఅభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం
- బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కిశోర్కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి

మరోమారు మీ తుంగతుర్తి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించండిని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్కుమార్ కోరారు.ఆదివారం ఆదివారం మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా బొల్లంపల్లి ,సీతారాంపురం,చాకలిగూడెం, కొత్తగూడెం, రామన్నగూడెం, వేల్పుచర్ల,అడివెంల, ఉయ్యాలవాడ, కుంచమర్తి గ్రామాల్లో ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో మరో మారు బీఆర్ఎస్కు ఓట్లు వేసి మరోమారు గెలిపించాలని కోరారు.కేసీఆర్ పేదల పక్షపతి అని, ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.మరో మారు అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో అందుబాటులో ఉండే విధంగా మీ నాయకుడిగా సేవ చేసుకుంటానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా దూరంగా ఉండే నాయకులకు ఓటు వేయొద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో తుంగతుర్తి నియోజకవర్గ ఆసరా పింఛన్49399 మందికి, 2700 మందికి దళితబంధు,



కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబీమా, బీసీబంధు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు గుండగాని సోమేష్గౌడ్, ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్కుంట్ల సురేందర్రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ,నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచులు దానం సుజాత, బైరబోయిన సునీత రామలింగయ్య, కుంభం కరుణాకర్,ఉగ్గ ఉపేంద్ర, లింగరాజు, తిరుమల పద్మ వెంకటయ్య, సాగర్ల బుచ్చయ్య, ఎంపీటీసీలు కనుక పద్మ శ్రీనివాస్, బొడ్డు రామలింగయ్య, కోఆప్షన్ సభ్యులు హమీద్ పాల్గొన్నారు.

చెక్పవర్ తొలగించడంలో రాజకీయ జోక్యం లేదు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని కేశవాపురం గ్రామ ఉపసర్పంచ్ తూము లింగయ్య చెక్పవర్ తొలగింపు విషయంలో రాజకీయ జోక్యం లేదని, కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ మిర్యాల అనిత జనార్దన్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో



మాట్లాడారు.తనతో పాటు ఉపసర్పంచ్ తూము లింగయ్యతో కలిసి చెక్పవర్ కొనసాగుతూ నిధులను దుర్వినియోగం కాకుండా కొనసాగుతుండగా గత మూడు నెలల నుంచి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు, సర్పంచ్ చేసిన బిల్లులకు ఆటంకాలు కలిగిస్తుండడంతో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి ఉపసర్పంచ్ లింగయ్య చెక్పవర్ను తొలగించారన్నారు.ఇవేవీ తెలియకుండానే తమపై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.భేషరతుగా వెంటనే ఉపసర్పంచ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై గ్రామంలో బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు.

ప్రచారం కంటే ప్రాణమే ముఖ్యం

- యాక్సిడెంట్ అయి రోడ్డు పక్కన ఉన్న చిన్నారిని హాస్పిటల్ తరలించిన వట్టె రేణుక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పొట్లపాడు గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరు పిల్లలతో కలిసి ఆదివారం సూర్యాపేటకు సరుకులు తీసుకొని తిరిగి వారి ఊరికి పోతుండగా పట్టణంలోని జమ్మిగడ్డలో రోడ్డుపై యాక్సిడెంట్ అవ్వడంతో చిన్న బాబుకు తల పగిలి రక్తంతో బాబు ఏడుస్తుండడాన్ని చూసి వెంటనే ఆ మార్గంలో వెళ్తున్న వట్టె రేణుక ప్రచారం కంటే ప్రాణమే ముఖ్యమని.. తన సొంత కారులో ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అక్కడే ఉన్న జానయ్య కుమారుడు వట్టెగణేష్యాదవ్ దగ్గరుండి హాస్పిటల్లో ట్రీట్మెంట్ ఇప్పించారు. అనంతరం బాబు తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి వెళ్లారు.



బీఎస్పీలోకి భారీగా ప్రముఖుల చేరికలు

- కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్,గండూరి రాధిక రమేశ్ చేరిక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బహుజన వాదాన్ని బలపరచడం కోసం సూర్యాపేట పట్టణంలోని 45 వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్ లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి ఆదివారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పావని కృపాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్లో సముచిత స్థానం కల్పించకపోవడంతో పార్టీలో ఉండలేక బీఎస్పీలో చేరుతున్నట్టు తెలిపారు.ప్రజా బలం లేని వారికి పదవులు అంటగడుతూ ప్రజా బలం ఉన్న మాకు అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన అందరు కూడా ఏకమై జానన్నకు మద్దతు తెలపాలని కోరారు. ఒక మహిళను జడ్పిటిసి ఇబ్బందులు పెడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం లేని చోట ఉండలేకనే బిఎస్పి పార్టీలో చేరుతున్నారు తెలిపారు.అనంతరం గండూరి రాధిక రమేష్ మాట్లాడుతూ 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారికి గౌరవ ఇవ్వకుండా అగౌరవపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ పేరు చెప్పుకునే మంత్రి జగదీశ్రెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం చెయ్యి విరిగితే ఇప్పటివరకు కూడా మరమ్మతులు చేపట్టలేదని విమర్శించారు.పార్టీ కోసం పని చేసిన తనను కాదని కౌన్సిలర్ టికెట్ వేరే



ఇచ్చాడని, నా ఓటమి కోసం గడప గడప తిరిగిన జగదీష్ రెడ్డిని ఎవరు నమ్మక నా వెంటే జనం ఉన్నారని అన్నారు.జగదీష్ రెడ్డి నియంత పాలన తట్టుకోలేక ప్రజలు సూర్యాపేట నుంచి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పిలుపునిచ్చారు. మంత్రి జగదీశ్ రెడ్డి ప్రలోభాలకు గురి చేసిన, భయభ్రాంతులకు గురి చేస్తున్న లెక్కచేయకుండా బహుజనవాదం బలోపేతం చేయడానికి కౌన్సిలర్లు బీఎస్పీ వైపు



చూస్తున్నారన్నారు.జగదీష్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోసం పోరాటం చేసిన వారికి కాకుండా ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కౌన్సిల్లో ప్రశ్నించినందుకుగాను పలువురుకి టికెట్ ఇవ్వకుండా అణగదొక్కుతు ప్రయత్నం చేశాడని అన్నారు.జగదీశ్ రెడ్డి మొదటిసారి పోటీ చేసినప్పుడు కనీసం ఖర్చులకు లేకపోతే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఆర్థిక సాయం అందజేసి గెలిపించుకున్న సంఘటన మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సూర్యాపేట ప్రజలు చైతన్యవంతులని జగదీష్ రెడ్డి పప్పులు ఉడకపోవని ఇకనుంచి తరిమి పంపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కోట్ల రూపాయలు మంత్రి దగ్గరుంటే కోట్ల మంది బహుజనులు నా వెంట ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముందు45, 38 వార్డు కౌన్సిలర్లతోపాటు వ్యాపారవేత్త బొమ్మగాని సైదులు గౌడ్, చివ్వెంల మండలం వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు నెమ్మాది మల్సూర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు.బీజేపీ ఉపాధ్యక్షులు కోదాటి విజయకుమార్,పార్టీకి రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు.రాయినిగూడెం మాజీ సర్పంచ్ముత్యాల సైదులు, చివ్వెంల మాజీ ఎంపీపీ కుమారుడు ఇట్టిమల్ల స్టాలిన్, చింతల సురేష్, బిల్డర్ శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘం నాయకులు గంపల రవిచంద్ర, ఇట్టిమల్ల విక్రం, హేమంత్ తదితరులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి వట్టె రేణుక యాదవ్, 6వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగానాయక్, సర్పంచులు కేశబోయిన మల్లయ్య, బోడబట్ల కవిత శ్రీను, ఎంపీటీసీ ఇందిర, నాయకులు చాంద్ పాషా, మీర్ అక్బర్, ఆవుల అంజయ్య, బెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీంలు

- బీఆర్ఎస్మోసపూరిత హామీలను నమ్మొద్దు
- కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీ స్కీంలను కచ్చితంగా అమలు చేస్తామని కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్, నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్గొండ పట్టణంలోని 47, 45, 43వ వార్డులలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేశ్గౌడ్, నల్గొండ కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్లీడర్ బుర్రి శ్రీనివాస్రెడ్డి, కౌన్సిలర్లు ఆమేర్, ఆయేషా ఫర్విన్ ఖలీల్తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలతో పాలన సాగించిందే తప్ప నలగొండను అభివృద్ధి చేయలేదని విమర్శించారు.నల్లగొండలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా పేద ప్రజలను వంచనకు గురి చేసిందని ఆరోపించారు.గత ఎన్నికల ముందు నల్లగొండను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానన్న సీఎం కేసీఆర్కు ఎవరు అడ్డుపడ్డారని, ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు.సీఎం కేసీఆర్ మరోసారి నల్లగొండ ప్రజలను మోసం చేయడానికి వస్తాడని, అతని మోసపూరిత మాటలు ఎవరు నమ్మవద్దని కోరారు.నియోజకవర్గంలోని రోడ్లు అధ్వానంగా మారాయని, గుంతలు పడిన చోట



కనీసం మట్టి కూడా పోయలేదని విమర్శించారు.నల్లగొండ నియోజకవర్గంలో గతంలో తాను చేసిన అభివృద్దే తప్ప ప్రస్తుతం ఎమ్మెల్యే చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు.జండుబాం పెట్టుకొని ఏడవడం తనకు రాదని ,పేద ప్రజల కన్నీళ్లు తుడుస్తానన్నారు.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన కౌన్సిలర్లు డబ్బులు తీసుకుని పార్టీ మారారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.పార్టీ మారిన ఏ ఒక్క కౌన్సిలర్కు డబ్బులు ఇవ్వలేదని స్పష్టం చేశారు.వారంతా ఎమ్మెల్యే వ్యవహార శైలి నచ్చక నల్లగొండ అభివృద్ధి కోసం నాతో కలిసి పని చేయడానికి వచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్రెడ్డి, భాస్కర్, సమద్, ఫసహత్ బాబా, కాంగ్రెస్ నాయకులు మునాస ప్రసన్న, బంగినపల్లిరవి, మునస నాగరాజు, నర్సింగ్ నవీన్, మునాస వినయ్, వంగాల అనిల్రెడ్డి, మహమ్మద్ రఫీ, వహీద్, వాజిద్, కొత్తపల్లి గణేష్,దాసరి రవి,కిరణ్, ఇబ్రహీం, ఇంతియాజ్, హుస్సేన్, పయీమ్, పాశంనరేష్రెడ్డి,ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి,సూరెడ్డి సరస్వతి,పాదం అనిల్,జయకుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాంగ్రెస్ నాయకులు కొండూరు పవన్, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు మీద కాంగ్రెస్ కార్యాలయాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఖిల్లా పైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ కన్న తల్లి లాంటిదన్నారు. కుటుంబ పరిపాలనకు చరమగీతం పాడాలని, నియంత పరిపాలనను అంతమొందించాలని వారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అతని పడకుండా, ఎవరి బెదిరింపులకు భయపడకుండా, ప్రతి ఒక్క కార్యకర్తకు మేమున్నామంటూ భరోసా కల్పించే వ్యక్తి బాలు నాయక్ ను గెలిపించుకొని అసెంబ్లీకి పంపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, మాజీ జెడ్పీటీసీ హరినాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పు శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ కురుమేటి బజారు, గౌని గీతా జంగయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బుర్రి వెంకటయ్య గౌడ్, కేతావత్ శ్రీను, కొండ్రెడ్డి రాములు, పులి కంటి యాదగిరి, కురుమేటి అభిలాష్, కురుమేటి రామకృష్ణ, ఎస్కె.గౌస్‌పాషా,రూప్‌సింగ్, నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుండి ఏఐఎఫ్‌బీలో భారీ చేరికలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్ గెలుపును కోరుతూ కనగల్ మండలం యం.గౌరారం గ్రామానికి చెందిన సుమారు 200 మంది తమ పార్టీలను విడిచి పిల్లి కృష్ణంరాజు అధ్వర్యంలో ఏఐఎఫ్‌బీలో చేరారు.ఈ సందర్భంగా కృష్ణం రాజు వారికి శాలువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

కాంగ్రెస్ పట్టణ జనరల్ సెక్రెటరీగా నారాయణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ పట్టణ జనరల్ సెక్రెటరీగా నీరుకంటి నారాయణను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఎన్నికపత్రం అందజేశారు.ఆదివారం స్థానిక రాజీవ్ భవన్‌లో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మెన్ ఎం ఏ సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు చేతుల మీదుగా ఎన్నికున్న ధృవీకరణపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తులా పని చేస్తానన్నారు.ఆయన ఎన్నిక పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ మండలం, చింతబాయిగూడానికి చెందిన గోపగాని శ్రీనాథ్‌గౌడ్ గత నెల 22వ తేదీన అకాలంగా మరణించాడు.తమతో పాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న బాల్యమిత్రులు రూ.31,716లను సేకరించి మృతుని భార్యబిడ్డలకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్. సతీష్, జె.నాగరాజు, పి.సతీష్, జి. మురళి, కే. నగేష్, టి. నాగేంద్రబాబు, టి. రవి, బి. శ్రావణ్, ఎస్.అరుణ్ కుమార్, కె.రమేష్, జి.రవీందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డిండి:డిండి గ్రామానికి చెందిన ముదిరాజ్ కార్యవర్గ సభ్యుడు పొలం కృష్ణయ్య మరణించినందున ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన కుటుంబసభ్యులకు రూ. 15వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పోలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పొలం లక్ష్మణ్, సాయిబాబా, గుడి రాములు, తవిటి సైదులు, సంఘ సభ్యులు నుకం వెంకటేష్, తవిటి మల్లయ్య నుకాం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఇంద్ర బాయికి నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలం చిన్ననారాయణపురం గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహయాదవ్ భార్య కొత్త ఇంద్ర బాయి యొక్క దశ దిన కర్మకు ఆదివారంజెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి హాజరై. మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి ,ఎంపీటీసీ సభ్యులు పుల్లెంల ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, రైతుబంధు మండలఅధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, సర్పంచులు కర్నాటి ఉపేందర్, మాదగోని నర్సింహా , నాయకులు రామకృష్ణ , గద్దపాటి సైదులు పాల్గొన్నారు.

యుద్ధభేరి సభకు తరలి వెళ్లిన నాయకులు

చిట్యాలటౌన్ :ఇందిరాపార్క్ వద్ద జరిగే మాదిగల యుద్ధభేరి సభకు ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు ఆదివారం చిట్యాల నుండి బయలుదేరి వెళ్ళారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి నర్సింహ,నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు చింత సైదులు, చిట్యాల మండల అధ్యక్షులు పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడారు.రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలని, మాదిగల జనాభా దామాషా ప్రకారం సీట్ల కేటాయింపు జరపాలని డిమాండ్ చేశారు.తరలివెళ్లిన వారిలో పోకల ఉదయ్, మీసాల శ్రీకాంత్, ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ చిత్రగంటి నవీన్ కుమార్,జిట్ట సాయివర్ధన్ రాజు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి జరగాలంటే నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



నల్లగొండ నియోజకవర్గంలో 1350 కోట్లతో నల్లగొండ నవనిర్మాణం జరుగుతుందని మరింత అభివృద్ధి జరగాలంటే నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని వీటీకాలనీలోని క్యాంపు కార్యాలయంలో చెరుకు సుధాకర్ ఆధ్వర్యంలో 32, 46 వార్డులకు సంబంధించిన దాదాపు 500 మంది కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, టీఎస్‌యూ విద్యార్థి విభాగం ముఖ్య నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.4సార్లు ఎమ్మెల్యే గా, మంత్రిగా పని చేసినా కోమటిరెడ్డి హయాంలో నల్లగొండలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు.నల్గొండ ప్రజలు తిరస్కరిస్తే ఇక్కడి నుంచి పారిపోయిన కోమటిరెడ్డి ఇక్కడి ప్రజల ఓట్లను అడిగేందుకు సిగ్గుండాలని మండిపడ్డారు.ఇప్పుడు మళ్లీ నల్లగొండను చీకట్లోకి నెట్టేందుకు మళ్లీ వచ్చి ఓట్లు అడుగుతున్నాడని ఆరోపించారు.మళ్లీ కారు గుర్తు గెలిస్తేనే గ్యాస్ ధరలు తక్కువగా వస్తాయని , రైతు బంధు బీసీ బంధు ధళిత బంధు వంటి సంక్షేమ పథకాలు అందుతాయనిన్నారు.ఆ గట్టున తోడేలు లాంటి భూ కబ్జాదారుడు, మోసగాడు ఉన్నాడని,ఈ గట్టున నల్గొండను బంగారు నల్గొండ చేసే భూపాలుడు ఉన్నాడన్నారు.ఈ కార్యక్రమంలో డా.సుహాస్, గ్రంథాలయ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణఅధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నాయకులు రహీంఖాన్ ,కిరణ్‌రెడ్డి, సింగారపు విజయ్, పాలకూరి సైదులు గౌడ్, సైదమ్మ, శోభి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వామి గౌడ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన బోడిగె స్వామిగౌడ్‌ను నియమిస్తూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపు కొరకు నా శాయశక్తుల కృషిచేస్తానని, తనపై నమ్మకం ఉంచి తన నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, నకిరేకల్ మాజీఎమ్మెల్యే వీరేశంకు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డికి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్యకు, ఎంపీటీసీలఫోరం జిల్లా పాశం శ్రీనివాస్‌రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అసెంబ్లీ బరిలో జిల్లా సాధన..!

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే ఏకైక లక్ష్యంగా ఏర్పాటైన మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది.జిల్లా ఏర్పాటు ఉద్యమం రెండేండ్లుగా శాంతియుతంగా చేస్తున్న ప్రధాన పార్టీలు ఉద్యమంలో భాగస్వామ్యం కాకపోవడం జిల్లా ఏర్పాటు ప్రకటనపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఉద్యమం తీవ్రత ప్రజల్లో తీసుకువెళ్లేందుకు పోటీకి సిద్ధమవుతోంది.ఈ మేరకు సాధన సమితి ముఖ్యులు ఉద్యమకారుల నుండి ఒకరిని పోటీలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు.అందుకు సంబందించిన ఏర్పాట్లు చేసుంటున్నందున ఒకటి రెండు రోజుల్లో నామినేషన్ కూడ వేయనున్నట్లు జిల్లా సాధన సమితి ముఖ్యులు ఒకరు తెలిపారు. జిల్లా ఏర్పాటు అవశ్యకత, జిల్లా ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజ నాలను ప్రచార అయుధాలుగా ఉపయోగించుకోనున్నట్లు ఆ సమితి సభ్యులు పేర్కొంటున్నారు.

పయివేట్ ఎలక్ట్రికల్ యూనియన్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయాన్ని ఆ సంఘ అధ్యక్షులు మర్రి యాదగిరి నార్కట్‌పల్లి పట్టణంలో .ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీపీఈటీ ఎఫ్ రాష్ట్ర కమిటీ సలహాదారులు ఖమ్మంపాటి నరసింహులు,గౌరవ అధ్యక్షులు బోడ వెంకన్న,బెల్లి దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి, పల్లె శ్రీనివాసరెడ్డి, కనకారావు, రఘు, కొప్పు అంజన్ కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటమే ప్రజాపంథా లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాపంథా లక్ష్యమని, ఆ దిశగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి ప్రజా వ్యతిరేక విధానాలకు సీఎం కేసీఆర్ నిత్యం మద్దతుగా ఉంటూ అండగా నిలిచారని ఆరోపించారు.అనంతరం సూర్యాపేట నియోజకవర్గ ప్రజాపంథా అసెంబ్లీ అభ్యర్థిగా కొత్తపల్లి రేణుకను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, వేర్పుల లక్షయ్య,పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, ప్రగతిశీల ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు, పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషిమాతా, కోశాధికారి జయమ్మ,లక్ష్మమ్మ, నాగమ్మ, రమణ,గౌరమ్మ భవాని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు భారీషాక్

నవతెలంగాణ-చింతపల్లి

ఆదివారం చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి, తిరుమలాపురం గ్రామపంచాయతీ నుండి బీఆర్‌ఎస్ నుండి 100 మందికి కాంగ్రెస్ కండువా కప్పి వారిని ఆహ్వానించారు.అనంతరం దేవరకొండ మాజీ శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు చరమగీతం పాడాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికులాగా పోరాడి కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆగిరేకుల నాగభూషణ్, గార్లపాటి వెంకటయ్య, ఉపసర్పంచ్ పోలగోని శారాదావినోద్‌గౌడ్, మండల నాయకులు గజ్జల వెంకట్‌రెడ్డి, నెల్వలపల్లి గ్రామ శాఖ బండ్ల నాగయ్యగౌడ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండలకేంద్రానికి చెందిన జూలూరి సతీష్ అనారోగ్యంతో మృతి చెందాడు.ఆదివారం స్నేహితులు మండలకేంద్రంలోని జిల్లా పాఠశాలలో పదో తరగతి (2000-2001)విద్యను అభ్యసించిన మిత్రులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి చిన్ననాటి మిత్రుల సహకారంతో రూ.40500 కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,సురేష్, ఆగమల్లు,శ్రీదర్,సంతోష్, చిరంజీవి తదితరుల పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన వట్టె జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని కుడకుడ గ్రామానికి చెందిన కంచగంట్ల సతీష్ రేణుక ల కుమారుడు రుతిన్ యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం నెమ్మికల్‌లోని వందన ఫంక్షన్‌హాల్ లో నిర్వహించారు.ఈ వేడుకలకు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఆయన వెంట కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రాధిక రమేష్, నాయకులు కోదాటి విజయకుమార్ ఉన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోతి ఇందిర కృపాకర్

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోతి ఇందిరా కృపాకర్‌ను ప్రకటించామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్ధమల్ల వెంకట్రావు తెలిపారు.ఈ సందర్భంగా కోతి ఇందిర మాట్లాడుతూ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రెండు మూడు రోజుల్లో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గ ఓటర్‌ను, నియోజకవర్గ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నానన్నారు.ఓటర్లంతా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

నవతెలంగాణ

కారు దిగుతున్న బీఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ గూటికి వలసెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- దిక్కుతోచని స్థితిలో చిరుమర్తి కేడర్

నవతెలంగాణ-రామన్నపేట



పూర్తిగా నిండిన చెరువు కత్త దునకడమో, కట్టకు గండిపడడం తప్పదంటారు. ఎక్కిన కొండ ఏనాటికైనా దిగక తప్పదు అన్నట్లుగా, ఒకనాడు ఇమ్మడి, ముమ్మడిగా కారెక్కిన నేతలు, కార్యకర్తలు నేడు అదే కారు దిగిపోతా ఉండడంతో నాడు సంతోషించిన నేతలే నేడు దుఃఖించక తప్పడం లేదు. రామన్నపేట మండలంలోని అనేకమంది ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి, జిల్లా స్థాయి నేతలు, కార్యకర్తలు కారు దిగి కాంగ్రెస్ పార్టీకి వరస కట్టి వలస వెళుతున్నారు. ఇప్పటికే ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు, వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, పల్లివాడ గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్యా స్వామి, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, నిదానపల్లి సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, అనేకమంది వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి చేరిపోగా, అదే వరుసలో ఇంకా అనేకమంది వలస బాటలో ఉన్నారు. ఇటీవలే రామన్నపేట జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వీరు నేడు రామన్నపేటలో నిర్వహించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రోడ్ షో ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరుకున్నట్లు సమాచారం. వీరితో పాటు మరో ఎనిమిది మంది వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నట్లు మండల కేంద్రంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్కరుగా ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కారు దిగుతుండడంతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అయోమయంలో ఉన్నట్లు, ఆయన క్యాడర్ దిక్కు తోచని స్థితిలో ఉన్నట్లు మండలంలో విస్తృతమైన చర్చ సాగుతోంది.

అధిక ప్రాధాన్యత ఇచ్చి మోసపోయారన్న చర్చ..

స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొందరికి పార్టీలో అధిక ప్రాధాన్యత ఇచ్చి మోసపోయారని, చెప్పుడు మాటలకు ప్రాధాన్యత ఇచ్చేవారని ఆ మాటల్లో ఎంత వాస్తవమో, అవాస్తవం ఉందో క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం అనే విధానాన్ని విస్మరించాలని, అది కాదు సార్ ఇది అని చెప్పితే కూడా వినిపించుకునేవారు కాదని, ఒకసారి నమ్మితే ఆ నమ్మకాన్ని మరింత ధృఢపరుచుకునే వారిని, ఆ చెప్పుడు మాటలని అమల్లో పెట్టే వారిని, ఈ విధంగా నమ్మకమైన కేడర్‌ను దూరం చేసుకున్నారన్న చర్చ ఆయన కేడర్ లో విస్తృతంగా సాగుతోంది.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచులు

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని గొల్లగూడెం సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్, రాయపాడు సర్పంచ్ ఆపూర్వ పద్మ శ్రీశైలం యాదవ్‌లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. రానున్న మూడు నాలుగు రోజుల్లో మరి కొంతమంది సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు సమాచారం. దీంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలంగా మారానునట్ల ప్రజలు భావిస్తున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వర్కట్ పల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు 60 మంది సర్పంచ్ మీసాల శేఖర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడ్డి, స్వామి,చింతకాయల కృష్ణయ్య,కొండా ఆంజనేయులు,బండి మహేష్,మహేందర్ రెడ్డి,,బందారు యాదయ్య,ఎల్లయ్య,వేముల శ్రీరాములు,వేముల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు పెద్ద ఎత్తున డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆయన నివాసం వద్ద చేరారు. డీసీసీబీ చైర్మెన్ బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బోయినపల్లి గ్రామం నుండి 100 మంది, మేడిపల్లి 200 మంది, గుండాల మండలం కొమ్మాయిపల్లి నుండి 100 మందికి బీఆర్ఎస్ కండువాలు కప్పిన డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

9న చంద్రపుల్లారెడ్డి 39వ వర్ధంతి సభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ (ఎంఎల్) అఖిల భారత ప్రధాన కార్యదర్శి, చంద్ర పుల్లారెడ్డి 39 వ,వర్ధంతి ఈ నెల 9 న,ఆలేరు టీ ఎన్ జీ ఓ భవన్ లో ఉదయం 11 గంటలకు వర్ధంతి సభ నిర్వహిస్తున్నామని,పార్టీ శ్రేణులు,ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ ఆదివారం కోరారు. వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ,ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి. కుమార్,జిల్లా నాయకులు చిర బోయిన. రాజయ్య,పద్మ. సుదర్శన్,ఇక్కిరి.కుమార్, తమ్మిడి. అంజయ్య, పోతుగంటి. అరుణ్, సుంచు.రాములు తదితరులు పాల్గొన్నారు.

చేనేతమిత్ర పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-వలిగొండ

గత సంవత్సరం కాలంగా చేనేత కార్మికులకు చెల్లించాల్సిన చేనేత మిత్ర పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చేనేత జిల్లా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు ఆదివారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం ప్రారంభంలో మగ్గం నేస్తూ జియో టాకింగ్ కలిగిన చేనేత కార్మికులకు నూలు కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ ప్రకటించిందని నూలు కొనుగోలు చేసి బిల్లులు చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించిన 40 రోజులలో కార్మికుల ఖాతాల్లో జమ అయ్యేదని తెలిపారు ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కార్మికుల ఖాతాలో జమ కావడంలేదని విమర్శించారు ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా నాయకులు గర్దాసు నర్సింహ నాయకులు ఐటిపాముల కుమార్ గంజి పుండరీకం కొంగ సత్యనారాయణ అప్పం స్వామి బోడ కుమార్ నర్మదా తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో భారీగా చేరికలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



పురపాలక కేంద్రంలో బై అండ్ బై ఫంక్షన్ హాల్ లో ఆదివారం పురపాలక కేంద్రానికి చెందిన జెడ్పీహెచ్ఎస్ 92 -93 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు 60 మంది, ఎలక్ట్రానిక్ యూనియన్ సభ్యులు 50 మంది, తోపాటు కనుముకుల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మట్టిపల్లి ఐలయ్య కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది రాపోలు వేణు కాంగ్రెస్ పార్టీలో నుంచి టిఆర్ఎస్ లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ చిట్టిపూలు విజయలక్ష్మి శ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మెన్ బత్క లింగస్వామి, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీతా వెంకటేష్, పట్టణ నాయకులు తడక రమేష్ తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఓటును స్వచ్ఛందంగా వేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ప్రజలు తమ ఓటును ఓటును స్వచ్ఛందంగా వేయాలని చౌటుప్పల్ సీఐ దేవేందర్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలంలోని సమస్య ఆత్మక ప్రాంతాలపై సిఐఎస్ఎఫ్ బిగాలతో పంతంగి, నేలపట్ల, ఎస్. లింగోటం, దండు మల్కాపురం వివిధ గ్రామాలకు ఓటుపై ఆయన ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని గ్రామాలను తిరుగుతూ సిఐఎస్ఎఫ్ బలగాలతో రూట్ మ్యాప్‌పై తిరిగారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు యాదగిరి, ధనుంజయ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ సమక్షంలో దండుమల్కాపురం గ్రామం నుంచి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.మునుగోడు మరింత అభివృద్ధి కావాలంటే కారు గుర్తుపై ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మల్కాపురం సర్పంచ్ ఎలువర్తి యాదగిరి,ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మస్తాన్ బాబు,రైతుబంధు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని లింగస్వామి,రామలింగేశ్వర స్వామి కమిటీ చైర్మన్ సుంకరి సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మహంకాళి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో సునీత ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

నేటి నుండి ఆలేరు మండలంలోని కందిగడ్డ తండా నుండి మంతపురి వరకు పలు గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత ప్రచారం నిర్వహించనున్నట్లు టిఆర్ఎస్ మండల నాయకులు కోటగిరి ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పార్టీ అమలు చేయకుండా, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మండల ఇన్చార్జి బూత్ అధ్యక్షుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినట్లయితే నియోజకవర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి కర్ణాటక ఎమ్మెల్సీ రవికుమార్ ఈవి రమేష్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి సురేష్ అంబాల నరేష్ ఇంటి రవి కోటిరెడ్డి వీరబాబు పాల్గొన్నారు.

వృద్ధులకు బ్లాంకెట్లు, బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మునగాల



మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా వృద్ధ అనాథ ఆశ్రమంలోని అనాథలకు ఆదివారం మునగాల గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయు లు కొప్పుల నరసింహారెడ్డి రగ్గులు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తన భార్య కొప్పుల లక్ష్మమ్మ జ్ఞాపకార్థం 22మంది వృద్ధులకు బ్లాంకెట్ లు 25కిలోల బియ్యం అందిం చినట్లు చెప్పారు. వృద్ధులకు సహాయ సహకారాలు అందించ టం అభినందనీయమని పలువురు కొనియాడారు. ప్రతి ఒక్కరు దాతృత్వ స్వభావం కలిగి వుండాలన్నారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల జైపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, ఎలకా నరేందర్ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యా యులు ఓరుగంటి రవి, ఆశ్రమ నిర్వా హకులు విజయలక్ష్మి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి మర్రి సంతోష్ ముదిరాజ్

- ఉత్తమ్ పద్మావతి, వేనేపల్లి చందర్రావు సమక్షంలో చేరిక

నవతెలంగాణ-కోదాడరూరల్



అనంతగిరి మండలం ఖానాపురం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సంతోష్ ముదిరాజ్ కాంగ్రెస్ గూటికి చేరారు. ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు సమక్షంలో తమ అనుచర వర్గం 500 మంది కార్యకర్తలకు, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ సంఖ్యలో జన సంద్రోహంతో ర్యాలీ నిర్వహించి పద్మావతి, చందర్రావు కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్రి సంతోష్ చేరికతో పార్టీ మండలంలో మరింత బలోపేతం అయిందని పేర్కొన్నారు. అనంతరం మర్రి సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లుగా తెలిపారు. నాతోపాటు పార్టీలో చేరేందుకు కదలి వచ్చిన గౌడ సంఘం మాజీ అధ్యక్షులు ఉయ్యాల కాశయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులకు, ముదిరాజ్ కులస్తులకు, ఎస్సీ ఎస్టీ బీసీ సోదరులకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు ముత్తవరపు పాండురంగారావు, మైబూజాని,పందిరి నాగిరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, బుర్ర పుల్లారెడ్డి, కాటం కాటం రెడ్డి ప్రసాద్ రెడ్డి, కొండపల్లి వాసు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కనగాల వీరయ్య, గాదె వెంకన్న భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ-పాలకీడు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్నగర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో ఉత్తంకుమార్ రెడ్డి గెలవబోతున్నారని, కాంగ్రెస్ పార్టీ పాలకీడు మండల నాయకత్వం ధీమా వ్యక్తం చేసింది. ఆదివారం మండల పరిధిలోని జాన్ పహాడ్, కల్మెట్ తండా గ్రామ శాఖ అధ్యక్షునిగా భూక్య శోభన్ నాయక్‌ను ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎంపీపీ గోపాల్ నాయక్ పార్టీ కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బుజ్జి మోతీలాల్, ఎంపీటీసీ విజయ వెంకట్, చెరువు తండ సర్పంచ్ కృష్ణ నాయక్, మండల నాయకులు బెల్లంకొండ నరసింహారావు, నీ మా నాయక్, వెచ్చ సందీప్, షరీఫ్, నాగరాజు, మొఖం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని నెమిల గ్రామం నుండి టీఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో ఆదివారం యాదగిరిగుట్టలోని తన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ ప్రధాన కార్యదర్శి ధర్మ హరినాథ్ రెడ్డి, చామకూర శేఖర్ రెడ్డి, రాపోలు భాస్కర్ రెడ్డి, పాల్వాయి భరత్ రెడ్డి, జైతారం శ్రీనివాస్ రెడ్డి, పులి రాజు, గవ్వల శ్రీకాంత్, పులి పరుశురాం, పాల్వాయి నర్సిరెడ్డి ,గొప్ప మధుసూదన్ రెడ్డి , సోమిడి ప్రభాకర్ రెడ్డి, జై తారపు యాకూబ్ రెడ్డి , పాల్వాయి యాకూబ్ రెడ్డి జెట్ట సిద్దులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-బొమ్మలరామరం

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు. ఆదివారం మండలంలోని మార్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సంక్షేమ పథకాలు సజావుగా సాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఆలేర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీతకు ఓటు వేసి మూడోసారి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదులకంటి రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్యారాము రాములు, సందగల్ల నవీన్, బ్రహ్మాచారి, సంగి పరశు రాం, కొండ్రా సాయికుమార్, అనిల్, వడ్లకొండ శ్రీకాంత్, తూముకుంట గణేష్, నవీన్, రాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్ కోళ్ల దుర్గాభవాని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో ఆదివారం బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని అర్బన్ కాలనీ నుండి 30 వ వార్డు 31 వ వార్డు నుండి పలువురు యువకులు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బింగి నరేష్ జిల్లా జనరల్ సెక్రెటరీ జువ్వగాని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ లోకి వెళ్లినట్లు తెలిపారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 11న జరిగే మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కమల్ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గస్థాయి సమావేశం మాచర్ల సైదులు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ 1996 తిరుపతి తీర్మానం, 1999 కాకినాడ తీర్మానం, భద్రాచలం తీర్మనాలు చేసి కేవలం తీర్మానాల వరకే పరిమితం కాకుండా తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రధాని నరేంద్రమోడీకి వర్గీకరణ కోసం లేఖ రాయాలన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ 19 ఎస్సీ నియోజకవర్గాలలో మాదిగల జనాభా ప్రకారం 14 సీట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు కందికంటి అంజయ్య, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు మేడి శంకర్, బొజ్జ వేణు గోపాల్, శ్రీపతి నర్సయ్య, వంటల ఆనంద్ బాబు, వంగూరి రాంప్రసాద్, ఏరసాని గోపాల్, నాయకులు లింగాల వెంకన్న, కొమ్ము శ్రీను, చింత వెంకన్న, మార్క, పందిరి రమేష్, మాచర్ల జగ్గజీవన్, సంగపాకసతీష్, ఆయులపాక అనిల్,పోలేపాకసురేష్ పాల్గొన్నారు.

దేశానికి మాదిగల శక్తి చూపించాలి

నల్గొండ కలెక్టరేట్ :ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 11న హైదరబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభతో దేశానికి మాదిగల శక్తి ఏంటో చూపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం నల్లగొండ మండలంలోని మర్రిగూడ గ్రామంలో నిర్వహించిన మాదిగల విశ్వరూప సన్నహాక సభకుముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాదిగలను నమ్మించి మోసం చేసిందని, ఆ మోసాన్ని గమనించి ఆ పార్టీకి పుట్టగతులు లేకుండా చేశామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, బొజ్జ దేవయ్య మాదిగ, మల్లేపాక వెంకన్న, లంకపల్లి నగేష్, గాదె రమేష్, బొజ్జ చిన్న, కొత్త వెంకన్న, కందుల మోహన్, కురుపాటి కమాలమ్మ, దుబ్బ సత్యనారాయణ, బొజ్జ రాబర్ట్ పాల్గొన్నారు.

సునీత గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు ఉండాలంటే మరోసారీ గొంగిడిసునీతమహేందర్ రెడ్డి గెలుపుకు బిఆర్ఎస్ పార్టీ ప్రతికార్యకర్తఒకసైనికులపనిచేయాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోబిఆర్ఎస్ కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఎన్నికల ప్రచారంలో, పీఎస్ గార్డెన్ లో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి ఏదో ఒక విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని, పార్టీ అధికారంలోకి వస్తే అమలయ్యే కొత్త సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని అన్నారు. సునీత మహేందర్ రెడ్డి గెలిస్తే మండలానికి గోదావరి జలాలు, మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తారని, మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాదని సునీత మహేందర్ రెడ్డి కి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి పార్టీ జిల్లా నాయకులు కే హరిదీప్ రెడ్డి సర్పంచులు భాష బోయిన ఉప్పలయ్య లగ్గాని రమేష్ ఎంపీటీసీ యాస కవిత మండల నాయకులు కోరే బిక్షపతి, పీ హేమలత, బిసు ధనలక్ష్మి బూడిద రాములు, పంజాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధికి పాటుపడుతా

నవతెలంగాణ-ఆత్మకూర్ (ఎం)

తనకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యఅన్నారు. ఆదివారం మండలంలోని రహీఖాన్ పేట, పోతిరెడ్డిపల్లి, పల్లెపాడు, పారుపల్లి, ఉప్పలపాడు, మోదుబావిగూడెం, టిరేపాక, కాప్రాయపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న, చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంతో పాటు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పిటిసి నరేందర్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి ముద్దసాని సిద్ధులు, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డిసర్పంచ్ సబ్బురి వెంకటేష్ ఎంపీటీసిలు బండ హంసమ్మ, మరియాల వెంకటేశ్వర్లు ,మండల ఓబిసి అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య మండలనాయకులు భాషబోయిన పాపయ్య, తండా శ్రీశైలం, మండల పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, జట్ట శ్రీశైలం, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ అనే నినాదంతో కాంగ్రెస్ నాయకులు ఈ నెల 17న చేపట్టిన ర్యాలీలో భాగంగా ట్రాఫిక్ అంతరాయం కలిగించడంతో పాటు, వన్‌వే రోడ్డును బ్లాక్ చేసినందుకు కాంగ్రెస్ నాయకులపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, నాయకులు గుంజ శ్రీనివాస్,రుణాల్‌రెడ్డి తమ్ముడు సిద్దు నాయక్ ,అజారుద్దీన్, చిలుకూరిబాలు, బెజ్జంసాయి, నాగలక్ష్మీతో పాటు మరికొందరిపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నెంబర్ 284/2023 కింద ఐపీసీ 108 341, 290 సెక్షన్ల కింద అక్టోబర్ 18న కేసు నమోదు చేశారు.కాగా కాంగ్రెస్ సీపీఐ(ఎం) పొత్తులో భాగంగా సీపీఐ(ఎం)కు మిర్యాలగూడ స్థానాన్ని కేటాయించవద్దని అక్టోబర్ 17న దామరచర్ల మండలం రాళ్లవాగుతండాలోని మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ స్తూపం నుండి 4వేల మందితో ర్యాలీ చేపట్టారు. మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్‌చౌక్ నుండి హనుమాన్ పేట ఫ్లవర్ బ్రిడ్జి వరకు కుడి వైపు రోడ్డున బ్లాక్ చేసి ర్యాలీ నిర్వహించారు.ఆ సమయంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం పెరగడంతో పాటు, రోడ్డును బ్లాక్ చేయడం కారణంగా వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయం ఆలస్యంగా ఆదివారం వెలుగు చూసింది.

ఎమ్మెల్యే సతీమణి వనితారెడ్డి ప్రచారం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం సిరివేణికుంట గ్రామంలో శనివారం రాత్రి ఎమ్మెల్యే సతీమణి పైలవనిత రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం సతీమణి పైళ్ళ వనిత రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు చేసి గేలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడాల అనిత వెంకటేష్, నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్‌తో ఉప్పుకృష్ణ భేటి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మునుగోడు నియోజకవర్గ యువజన బీఆర్ఎస్ నాయకులు ఉప్పు కృష్ణ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తో కేటీఆర్ ను తెలంగాణ భవన్ లో ఆదివారం కలిశారు. మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు శాయ శక్తుల పనిచేయాలని కేటీఆర్ చెప్పారని అన్నారు.మరొకసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని కేటీఆర్ హామీ ఇచ్చారని ఉప్పు కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయిని వెంకటేష్,తూర్పింటి గణేష్, భూతం లింగస్వామి,పల్చం శ్రీకాంత్,బైసెట్టి శివ పాల్గొన్నారు.

కునూరులో పైళ్ల మన్వితరెడ్డి ప్రచారం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

తండ్రి గెలుపు కోరుతూ కూతురు పైల్ల మాన్విత రెడ్డి భువనగిరి మండలం కూనూర్ గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, గ్రామ సర్పంచ్ అంకర్ల మురళి, మూలే నాగేంద్ర బాబు, గ్రమశాక మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, నీల ఒంప్రకాష్, మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరు మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, జక్క రాఘవేందర్, రకెల శ్రీనివాస్, కేశవపట్నం రమేష్, కంకల మహేష్, సిల్వెరు మధు, కరుణాకర్ పాల్గొన్నారు.

ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణ కాంగ్రెస్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం న్యూ దీప్తి హెూటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, టిపిసిసి ఇన్సూరెన్స్ చైర్మన్ మల్లాడి పవన్, భువనగిరి అసెంబ్లీ పరిశీలకులు నాగేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు.. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి తమ వంతు కృషి చేస్తామని కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి డెలిగేట్ తంగళ్లపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్, దొనకొండ వనిత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు ఆదివారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోసం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఏనాడు కూడా భువనగిరి నియోజకవర్గం ప్రజల సమస్యలపై మాట్లాడని దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా బస్వాపురం తిమ్మాపురం రిజర్వాయర్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం లో విఫలం అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు గడ్డమీది వీరస్వామి గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొండపైన పార్కింగ్ టికెట్ల రీసేల్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొండపైన పార్కింగ్ టికెట్లలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణ రావడంతో ఒక అధికారిని సస్పెండ్ చేశారు వివరాల్లోకి వెళితే దేవస్థానంలో కొండ కింద కెనరా బ్యాంక్ సిబ్బంది తో నిర్వహిస్తున్న కొండపైకి వాహన ప్రవేశ రుసుము కౌంటర్ సిబ్బంది టికెట్ రిసేల్ చేసినట్లుగా ఈవో కార్యాలయం దృష్టికి వచ్చింది ఈ విషయంపై ఉప కార్య నిర్వహణ అధికారి,ఏఈఓ లో విచారణ చేపట్టగా టికెట్ల విషయంలో బ్యాంక్ సిబ్బందితోపాటు ఆర్టీసీ బస్సులు నిర్వహణ సిబ్బంది వి యాదగిరి కొంతమంది హెూంగార్ల ప్రమేయం ఉన్నట్లు రుజువు అయింది.దీంతో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న యాదగిరిని తుది విచారణకు లోబడి నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గీతారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.మిగతాధికారుల పైన కూడా చర్యలు తీసుకునేందుకు పూర్తి విచారణ చేస్తున్నట్లు తెలిసింది.